रजिस्ट्री सं डी २२१
Registered No. D. 221
రిజిస్ట్రీ సంఖ్య డి. 221

Price Rs. 5.00 Paise.
మూల్యము రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
EXTRAORDINARY
అసాధారణ

भाग XVI अनुभाग I
Part XVI Section I
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
PUBLISHED BY AUTHORITY
ప్రాధికారముద్వారా ప్రచురింపబడినది

| | | | | | |
|---|---|---|---|---|---|
| सं ५ | नई दिल्ली | सोमवार | १९ अगष्ट, १९९१ | २८ स्रवन, १९१३ शका | खंड ६ |
| No. 5 | New Delhi | Monday | 19th August, 1991 | 28th Sravan, 1913 saka | Vol.-6 |
| సంఖ్య 5 | న్యూఢిల్లీ | సోమవారము | 19 ఆగష్టు, 1991 | 28 శ్రావణ, 1913 శక | సంపుటము 6 |

## MINISTRY OF LAW AND JUSTICE
## LEGISLATIVE DEPARTMENT

New Delhi, 23rd June, 1990/2nd Ashadh, 1912 Saka

The Translations in Telugu of the following, namely :-

(1) The Prevention of the Immoral Traffic Act, 1956 (Act 104 of 1956), (2) The Registration Act, 1908 (Act 16 of 1908) and (3) The Provincial Insolvency Act, 1920 (Act 5 of 1920) are hereby published under the authority of the

president and shall be deemed to be the autoritative Texts thereof in Telugu Under Clause (a) of section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (Act 50 of 1973).

# శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ

## (శాసన నిర్మాణ విభాగము)

న్యూఢిల్లీ, 23 జూన్, 1990/2 ఆషాఢ, 1912 శక

ఈ క్రింది చట్టములు, అనగా :-

(1) ది ప్రివెన్షన్ ఆఫ్ ఇమ్మొరల్ ట్రాఫిక్ యాక్ట్, 1956 (1956లో 104వ చట్టము), (2) ది రిజిస్ట్రేషన్ యాక్ట్, 1908 (1908లో 16వ చట్టము) మరియు (3) ది ప్రొవిన్షియల్ ఇన్‌సాల్వెన్సీ యాక్ట్, 1920 (1920లో 5వ చట్టము) ల యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆచట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లో 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# అన్నైతిక వ్యాపార (నివారణ) చట్టము, 1956.

(1956 లోని 104వ చట్టము)

(30 డిసెంబరు, 1956.)

అన్నైతిక వ్యాపార నివారణకు గాను 1950 మే 9వ దినమున న్యూయార్కులో సంతకము చేయబడిన అంతర్జాతీయ సాముదాయక నిర్ణయము (కన్వెన్షను)ను పురస్కరించుకొని నిబంధనలు చేయుటకైన చట్టము.

భారత గణరాజ్యము యొక్క ఏడవ సంవత్సరములో పార్లమెంటుచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది.

1. (1) ఈ చట్టమును అన్నైతిక వ్యాపార (నివారణ) చట్టము, 1956 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము, విస్తరణ మరియు ప్రారంభము.

(2) ఇది యావద్భారత దేశమునకు విస్తరించును.

(3) ఈ పరిచ్ఛేదము వెంటనే అములులోనికి వచ్చును; ఈ చట్టములోని మిగిలిన నిబంధనలు కేంద్ర ప్రభుత్వము రాజపత్రములో అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అములులోనికి వచ్చును.

2. ఈ చట్టములో, సందర్భమునుబట్టి అర్థము వేరుగా ఉన్ననే తప్ప,- నిర్వచనములు.

(ఏ) "వ్యభిచార గృహము" అను పదపరిధిలో వేరొక వ్యక్తి లాభము కొరకు గాని, ఇద్దరు లేదా అంతకెక్కువ మంది వ్యభిచారుల పరస్పర లాభము కొరకు గాని లైంగిక శోషణకు లేక దురుపయోగమునకు గురిచేయు ప్రయోజనములకై ఉపయోగించెడు ఏదేని ఇల్లు, గది, వాహనము, లేక స్థలము, లేక ఏదేని ఇంటిలోని, గదిలోని, వాహనములోని, లేక స్థలములోని ఏదేని భాగము చేరియుండును;

(ఏఏ) "బిడ్డ" అనగా పదహారు సంవత్సరముల వయస్సు నిండని వ్యక్తి అని అర్థము;

(బీ) "సంస్కరణ సంస్థ" అనగా, ఏ పేరుతో పిలువబడునదైనప్పటికిని, (21వ పరిచ్ఛేదము క్రింద సంస్కరణ సంస్థగ స్థాపింపబడిన, లేక లైసెన్సు పొందిన సంస్థయగు) ఏ సంస్థలో సంస్కరింపబడవలసిన వ్యక్తులను ఈ చట్టము క్రింద నిరోధించియుంచవచ్చునో ఆ సంస్థ అని అర్థము, ఈ పదపరిధిలో విచారణ క్రిందనున్న వారిని ఈ చట్టము ననుసరించి ఉంచదగు ఆశ్రయము చేరియుండును;

(సీ) "మేజిస్ట్రేటు" అనగా, అనుసూచి యొక్క మొదటి గడిలో నిర్దిష్టపరచబడినట్టి ఏ పరిచ్ఛేదములో ఆ పదము వచ్చునో ఆ పరిచ్ఛేదము ద్వారా ఒప్పగబడినట్టి అధికారములను వినియోగించుటకు సమర్థతగలవాడని అనుసూచి యొక్క రెండవ గడిలో నిర్దిష్టపరచబడినట్టి మేజిస్ట్రేటు అని అర్థము;

(సీఏ) "మేజరు" అనగా పదునెనిమిది సంవత్సరముల వయస్సు నిండిన వ్యక్తి అని అర్థము;

(సీబీ) "మైనరు" అనగా పదహారు సంవత్సరముల వయస్సు నిండిన, కాని పదునెనిమిది సంవత్సరముల వయస్సు నిండని వ్యక్తి అని అర్థము;

(డీ) "విహిత" అనగా ఈ చట్టము క్రింద చేయబడిన నియమముల ద్వారా విహితపరచబడిన అని అర్థము.

(ఈ) × × × × × ×

(ఎఫ్) "వ్యభిచారము" అనగా వ్యాపార ప్రయోజనములకై వ్యక్తులను లైంగిక శోషణకు లేక దురుపయోగమునకు గురిచేయుట అని అర్థము; మరియు "వ్యభిచారి"

(జీ) "సంరక్షణ సదనము" అనగా ఏ పేరుతో పిలువబడునదైనప్పటికిని, (21వ పరిచ్ఛేదము క్రింద స్థాపింపబడిన, లేక లైసెన్సు పొందిన సంస్థయగు) ఏ సంస్థలో అవేక్షణ, రక్షణలవసరమైనట్టి వ్యక్తులను ఈ చట్టము క్రింద ఉంచవచ్చునో మరియు తగిన సాంకేతికార్హతగల వ్యక్తులను, సాధన సామగ్రిని, తదితర సదుపాయములను సమకూర్చినారో ఆ సంస్థ అని అర్థము; అయితే ఈ పదపరిధిలో-

(i) విచారణ క్రిందనున్న వారిని ఈ చట్టము ననుసరించి ఉంచదగు ఆశ్రయము, లేక

(ii) సంస్కరణ సంస్థ;

చేరియుండదు.

(హెచ్) "పబ్లికు స్థలము" అనగా ప్రజల ఉపయోగార్థము ఉద్దేశింపబడినట్టి లేక వారికి ప్రవేశ సౌలభ్యముగలట్టి ఏదేని స్థలము అని అర్థము; మరియు ఇందు ఏదేని పబ్లికు వాహనము చేరియుండును;

(ఐ) "ప్రత్యేక పోలీసు అధికారి" అనగా ఈ చట్ట ప్రయోజనములకై ఒక నిర్దిష్ట ప్రాంతములో పోలీసు కర్తవ్య నిర్వహణ బాధ్యతలను వహించుటకై రాజ్య ప్రభుత్వముచే గాని, దాని తరఫున గాని నియమింపబడిన పోలీసు అధికారి అని అర్థము;

(జే) "దుర్వ్యాపార పోలీసు అధికారి" అనగా 13వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) క్రింద కేంద్ర ప్రభుత్వము నియమించిన పోలీసు అధికారి అని అర్థము.

జమ్మూ-కాశ్మీరు రాజ్యమునకు విస్తరించని అధిశాసనములను గూర్చిన అర్థాన్వయ నియమము.

2-ఏ. జమ్మూ-కాశ్మీరు రాజ్యములో అమలులో లేని శాసనమును గూర్చి ఈ చట్టములో చేసిన ఏదేని నిర్దేశమును ఆ రాజ్యమునకు సంబంధించి ఆ రాజ్యములో తత్సమానమైన శాసనము ఏదేని అమలునందున్నచో దానిని గూర్చి చేసిన నిర్దేశమైనట్లు అన్వయించవలెను.

వ్యభిచార గృహమును నడిపినందుకు, లేక ఆవరణలను వ్యభిచార గృహముగా ఉపయోగించుటకు అనుమతించినందుకు శిక్ష.

3. (1) వ్యభిచార గృహమును నడుపు, లేదా నిర్వహించు లేదా వ్యభిచార గృహమును నడుపుటలో గాని లేదా నిర్వహించుటలో గాని పనిచేయు, లేదా సహాయపడు ఏ వ్యక్తియైనను, మొదటిసారి దోషస్థాపితుడైనపుడు ఒక సంవత్సరమునకు తక్కువ కాకుండ, మూడు సంవత్సరములకు మించని కాలావధిపాటు కఠిన కారావాసముతోను, రెండు వేల రూపాయలదాక ఉండగల జుర్మానాతో కూడను శిక్షింపబడదగియుండును. రెండవసారి లేదా ఆ తరువాత దోషస్థాపితుడైన సందర్భములో రెండు సంవత్సరములకు తక్కువ కాకుండ, అయిదు సంవత్సరములకు మించని కాలావధిపాటు కఠిన కారావాసముతోను, రెండువేల రూపాయల దాక ఉండగల జుర్మానాతో కూడను శిక్షింపబడదగియుండును.

(2) ఏ వ్యక్తియైనను-

(ఏ) తాను ఏదేని ఆవరణ యొక్క కౌలుదారు, లీజుదారు, ఆక్రమణదారు, లేదా దాని బాధ్యత గల వ్యక్తి అయియుండి, అట్టి ఆవరణనైనను, అందలి ఏదేని భాగమునైనను వ్యభిచార గృహముగ ఉపయోగించుచో లేక ఏ యితర వ్యక్తియైనను అట్లు ఉపయోగించుచున్నాడని ఎరిగియుండియు అందుకు అనుమతించుచో, లేక

(బీ) ఏదేని ఆవరణ యొక్క సొంతదారు, లీజుదాత, లేదా యజమాని లేదా అట్టి సొంతదారు, లీజుదాత, లేక యజమాని యొక్క ఏజెంటు అయియుండి దానిని, లేక అందలి ఏదేని భాగమును, వ్యభిచార గృహ[illegible]గించుటకు ఉద్దేశింప బడినదని తాను ఎరిగియుండియు, దానిని అద్దెకిచ్చి[illegible] లేక అట్టి ఆవరణలను లేక అందలి ఏదేని భాగమును వ్యభిచార గృహముగా ఉపయోగించుటలో బుద్ధిపూర్వకముగా

అతడు రెండటిసారి దోషస్థాపితుడైనపుడు రెండు సంవత్సరముల దాక
ఉండగల కాలావధికి కారావాసముతోను, రెండు వేల రూపాయల దాక ఉండగల జుర్మానా
తోను, రెండవసారి లేదా ఆ తరువాత దోషస్థాపితుడైన సందర్భములో ఐదు
సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కఠిన కారావాసముతోను, జుర్మానాతోకూడను
శిక్షింపబడదగియుండును.

(2ఏ) ఉపపరిచ్ఛేదము (2) నిమిత్తము, ఆ ఉపపరిచ్ఛేదపు ఖండము (ఏ), లేక ఖండము (బీ)లో నిర్దేశింపబడిన ఏ వ్యక్తియైనను–

(ఏ) ఈ చట్టము క్రింద చేయబడిన సోదా ఫలితముగా ఆ ఆవరణ లేక అందలి ఏదేని భాగము వ్యభిచారము నిమిత్తము ఉపయోగింపబడుచున్నట్లు కనుగొనబడినదని అట్టి వ్యక్తి నివసించుచున్న ప్రాంతములో వ్యాప్తి (సర్క్యులేషన్)లో గల వార్తాపత్రికలో ప్రచురింపబడినచో, లేక

(బీ) ఖండము (ఏ)లో నిర్దేశింపబడిన సోదాలో కనుగొనబడిన సమస్త వస్తువుల జాబితా యొక్క నకలు అట్టి వ్యక్తికి ఈయబడినచో–

తద్విరుద్ధముగ రుజువు చేయబడునంతవరకు ఆ ఆవరణ లేక అందలి ఏదేని భాగము వ్యభిచార గృహముగా ఉపయోగింపబడుటకు ఎరిగి యుండియు అనుమతించుచున్నాడని, లేక సందర్భానుసారముగ, ఆ ఆవరణ లేక అందలి ఏదేని భాగము వ్యభిచార గృహముగా ఉపయోగింపబడుచున్నట్లు ఎరిగియున్నాడని పురోభావన చేయవలెను.

(3) తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికిని, ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (ఏ)లో, లేక ఖండము (బీ)లో నిర్దేశింపబడిన ఎవరేని వ్యక్తి, ఏదేని ఆవరణ లేక అందలి ఏదేని భాగము విషయమున ఆ ఉపపరిచ్ఛేదము క్రింద ఏదేని అపరాధమునకు దోషస్థాపితుడైనపుడు, ఆ అపరాధము జరిగిన సమయమున ఏ లీజు, లేక కరారు క్రింద ఆ ఆవరణ లీజు కీయబడినదో, లేక కలిగియుండబడినదో, లేక ఆక్రమణము చేసికొనబడినదో ఆ లీజు గాని, కరారు గాని, సదరు దోషస్థాపన జరిగిన తేదీనుండి ప్రభావశూన్యమై అమలులో లేనిదగును.

వ్యభిచారము వలని సంపాదనలతో జీవనము గడుపుమన్నందుకు శిక్ష.

4. (1) ఎవరేని ఇతర వ్యక్తి యొక్క వ్యభిచారము వలని సంపాదనలతో ఎరిగి యుండియు పూర్తిగాగాని, కొంతవరకు గాని జీవనము గడుపు పదునెనిమిది సంవత్సరముల వయస్సు పైబడిన ఏ వ్యక్తియైనను రెండు సంవత్సరముల దాక ఉండగల కాలావధికి కారావాసముతోగాని, వేయి రూపాయల దాక ఉండగల జుర్మానాతో గాని, లేక ఈ రెండింటితోగాని శిక్షింపబడదగియుండును, మరియు అట్టి సంపాదనలు ఒక బిడ్డ లేక ఒక మైనరు చేయు వ్యభిచారమునకు సంబంధించినవైనయెడల, ఏడు సంవత్సరములకు తక్కువ కాకుండను మరియు పది సంవత్సరములకు మించని కాలావధికి కారావాసముతో శిక్షింపబడదగియుండును.

(2) పదునెనిమిది సంవత్సరముల వయస్సు పైబడిన ఎవరేని వ్యక్తి–

(ఏ) ఒక వ్యభిచారితో కలిసి నివసించుచున్నట్లు లేదా అలవాటుగా ఒక వ్యభిచారితో ఉంటున్నట్లు, లేక

(బీ) ఎవరేని వ్యభిచారి యొక్క వ్యభిచారమునకు తోడ్పడుచున్నట్లు, దుష్ప్రేరణ చేయుచున్నట్లు లేక బలవంతపెట్టి అట్టి వ్యభిచారితో వ్యభిచారము చేయించుచున్నట్లు తెలుపునట్టి రీతిలో ఆ వ్యభిచారి రాకపోకలను నియంత్రించినట్లు, ఆదేశించినట్లు, లేదా తన ప్రభావమునకు గురిచేసినట్లు, లేక

(సీ) ఒక వ్యభిచారి తరఫున దళారిగా గాని, తార్పుడుదారుగ గాని వ్యవహరించుచున్నట్లు,

రుజువైనయెడల, తద్విరుద్ధముగ రుజువు చేయబడునంత వరకు, అట్టి వ్యక్తి, ఉపపరిచ్ఛేదము (1) యొక్క భావములో, ఎరిగియుండియు, వేరొక వ్యక్తి యొక్క వ్యభిచారము వలని సంపాదనలతో జీవనము గడుపుచున్నట్లు, పురోభావన చేయవలెను.

వ్యభిచారమునకై ఒక వ్యక్తిని తార్చుట, ప్రేరేపించుట లేదా తీసికొనిపోవుట.

5. (1) (ఏ) ఒక వ్యక్తిని, వ్యభిచారము నిమిత్తము, ఆ వ్యక్తి సమ్మతితోనైనను, సమ్మతి లేకుండనైనను తార్చిన లేదా తార్చుటకు ప్రయత్నించిన, లేక

(బీ) ఒక వ్యక్తి వ్యభిచారము నిమిత్తము వ్యభిచార గృహములో నివసించు చుండవలెనను, లేదా తరచుగా అచటికి వెళ్ళవలెనను ఉద్దేశముతో, ఆ వ్యక్తిని ఏదేని స్థలము నుండి వెళ్ళుటకు ప్రేరేపించిన, లేక

(సీ) వ్యభిచారము సాగించవలెనను, లేదా అందుకై పెంచబడవలెనను దృష్టితో ఒక వ్యక్తిని ఒక స్థలమునుండి మరొక స్థలమునకు తీసికొనిపోయిన, లేదా తీసికొని పోవుటకు ప్రయత్నించిన, లేదా ఒక వ్యక్తి అట్లు తీసికొని పోబడునట్లు చేసిన; లేక

(డీ) ఒక వ్యక్తిని వ్యభిచారము సాగించునట్లు చేసిన, లేక అందుకై ప్రేరేపించిన

ఏ వ్యక్తియైనను దోషస్థాపితుడైనప్పుడు, అతడు మూడు సంవత్సరములకు తక్కువ కాకుండ, ఏడు సంవత్సరములకు మించని కాలావధిపాటు కఠిన కారావాసముతోను, రెండు వేల రూపాయల దాకా ఉండగల జుర్మానాతో కూడను శిక్షింపబడదగి యుండును. ఈ ఉపపరిచ్ఛేదము క్రింది ఏదేని అపరాధము ఎవరేని వ్యక్తి ఇష్టమునకు వ్యతిరేకముగా చేయబడినచో, ఏడు సంవత్సరముల కాలావధిదాకా ఉండగల కారావాస శిక్ష పద్నాలుగు సంవత్సరముల దాకా ఉండగల కారావాస శిక్షగా పొడిగించబడవలెను:

అయితే, ఎవరికి సంబంధించి ఈ ఉపపరిచ్ఛేదము క్రింద అపరాధము చేయబడినదో ఆ వ్యక్తి,-

(i) బిడ్డ అయినచో, ఈ ఉపపరిచ్ఛేదము క్రింద నిబంధించబడిన శిక్ష ఏడు సంవత్సరములకు తక్కువ కాని కాలావధికి కఠిన కారావాస శిక్షగా పొడిగించబడవలెను; అయితే యావజ్జీవ శిక్షగా కూడ పొడిగించ వచ్చును, మరియు

(ii) మైనరు అయినచో, ఈ ఉపపరిచ్ఛేదము క్రింద నిబంధించబడిన శిక్ష ఏడు సంవత్సరములకు తక్కువకాకుండ, పద్నాలుగు సంవత్సరములకు మించని కాలావధికి కఠిన కారావాస శిక్షగా పొడిగించబడవలెను;

(2) x x x x x x x x

(3) ఈ పరిచ్ఛేదము క్రింది అపరాధమునకై విచారణను-

(ఏ) ఏ స్థలము నుండి ఒక వ్యక్తి తార్చబడెనో, వెళ్ళుటకు ప్రేరేపింపబడెనో, తీసికొనిపోబడెనో, లేదా తీసికొనిపోవునట్లు చేయబడెనో, లేక ఏ స్థలమునుండి అట్టి వ్యక్తిని తార్చుటకు, లేదా తీసికొనిపోవుటకు ప్రయత్నము చేయబడినదో ఆ స్థలములో, లేక

(బీ) ప్రేరేపణ ఫలితముగా ఆ వ్యక్తి ఏ స్థలమునకు వెళ్ళెనో, లేదా ఏ స్థలమునకు తీసికొనిపోబడెనో, లేదా తీసికొనిపోవునట్లు చేయబడెనో, లేదా ఆ వ్యక్తిని తీసికొనిపోవు ప్రయత్నము చేయబడినదో, ఆ స్థలములో

జరుపవలెను.

6. (1) ఎవరేని ఇతర వ్యక్తిని, ఆ వ్యక్తి సమ్మతితోనైనను సమ్మతి లేకుండనైనను– వ్యభిచారము సాగుచున్న ఆవరణలలో ఒక వ్యక్తిని నిరోధించి యుంచుట.

(ఏ) ఏదేని వ్యభిచార గృహములో, లేక

(బీ) ఆ వ్యక్తి తన భార్య/భర్త కానట్టి వ్యక్తితో సంభోగము జరుపవలెనను ఉద్దేశముతో ఏదేని ఆవరణలోనైనను, దానిపైనైనను–

నిరోధించియుంచు ఏ వ్యక్తియైనను దోషస్థాపితుడైనపుడు అతడు ఏడు సంవత్సరములకు తక్కువకాని కాలావధికి, అయితే యావజ్జీవము గాని, పది సంవత్సరముల దాకా గాని ఉండగల కాలావధికి రెంటిలో ఒక రకపు కారావాసముతో శిక్షింపబడదగియుండును మరియు జుర్మానాకు కూడ పాత్రుడగును:

అయితే న్యాయస్థానము, తీర్పులో పేర్కొనబడు పర్యాప్తమైన మరియు ప్రత్యేకమైన కారణములనుబట్టి, ఏడు సంవత్సరములకన్న తక్కువ కాలావధికి కారావాస శిక్ష విధించవచ్చును;

(2) ఎవరేని వ్యక్తి వ్యభిచార గృహములో ఒక బిడ్డతోపాటు కనుగొనబడిన యెడల, తద్విరుద్ధముగా రుజువుచేయబడిననే తప్ప, ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఆ వ్యక్తి అపరాధము చేసినట్లు పురోభావన చేయవలెను.

(2ఏ) వ్యభిచార గృహములో కనుగొనబడిన బిడ్డ గాని, మైనరుగాని లైంగికముగా దురుపయోగమునకు గురియైనట్లు, వైద్య పరిక్ష జరిగినమీదట కనుగొనబడినయెడల, తద్విరుద్ధముగా రుజువుచేయబడిననే తప్ప, ఆ బిడ్డగాని, మైనరుగాని వ్యభిచారము నిమిత్తము నిరోధించబడియున్నట్లు లేక సందర్భానుసారముగ వ్యాపారము నిమిత్తము లైంగిక శోషణకు గురిచేయబడినట్లు పురోభావన చేయవలెను.

(3) ఎవరేని వ్యక్తి, ఒక స్త్రీని గాని, బాలికను గాని వ్యభిచార గృహములో, లేక ఏదేని ఆవరణలో ఉండునట్లు బలవంతపెట్టు లేక ప్రేరేపించు ఉద్దేశముతో–

(ఏ) ఆమెకు చెందిన ఏవేని సొమ్ములను, దుస్తులను, డబ్బును లేదా యితర ఆస్తిని ఆమెకు ఈయకుండా ఆపిఉంచినచో; లేక

(బీ) అట్టి వ్యక్తిగాని, అతని ఆదేశానుసారముగాని ఆమెకు ఎరవుగా ఈయబడిన, లేక ఆమెకు సమకూర్చబడిన ఏవేని సొమ్ములను, దుస్తులను, డబ్బును లేక యితర ఆస్తిని ఆమె తనతో తీసికొనిపోయినట్లయితే ఆమెపై శాసనిక చర్యలు తీసికొనబడునని బెదరించినచో;

అతడు ఆ స్త్రీనిగాని, బాలికనుగాని ఆమె శాసనసమ్మత భర్తకానట్టి పురుషుడు ఆమెతో సంభోగము జరుపు నిమిత్తమై ఆ వ్యభిచార గృహములో లేక ఆ ఆవరణలో లేక దానిపై నిరోధించియుంచినట్లు పురోభావన చేయవలెను.

(4) తద్విరుద్ధముగా ఏదేని శాసనమున్నప్పటికిని, అట్టి స్త్రీకిగాని, బాలికకు గాని, లేక ఆమె కొరకు గాని ఎరవుగా ఈయబడినట్లు, లేక సమకూర్చబడినట్లు, లేక అట్టి స్త్రీగాని, బాలికగాని కుదువపెట్టినట్లు చెప్పబడునట్టి ఏవేని సొమ్ములను, దుస్తులను, లేదా యితర ఆస్తిని రాబట్టుకొనుటకై, లేక అట్టి స్త్రీగాని, బాలికగాని చెల్లించవలసియున్నట్లు చెప్పబడునట్టి ఏదేని డబ్బును రాబట్టుకొనుటకై, ఆ స్త్రీని లేక బాలికను నిరోధించియుంచినట్టి వ్యక్తి ప్రేరణపై, ఆమెపై ఎట్టి దావాగాని, అభియోగముగాని, ఇతర శాసనిక చర్యగాని ఉండదు.

7. (1) ఏ వ్యక్తియైనను,– పబ్లికు స్థలములలో లేక వాటి పరిసరములలో వ్యభిచారము.

(ఏ) ఉపపరిచ్ఛేదము (3) క్రింద అధిసూచింపబడినట్టి ప్రాంతములో లేదా ప్రాంతములలో ఉన్నట్టి, లేక

(బీ) ఏదేని సార్వజనిక మతారాధన స్థలమునకు, విద్యాసంస్థకు, వసతి గృహమునకు, ఆసుపత్రికి, నర్సింగ్ హోమ్‌కు లేదా విహితపరచబడిన రీతిలో పోలీసు కమీషనరుచే గాని, మేజిస్ట్రేటుచే గాని ఈ విషయమున అధిసూచింపబడినట్టి ఏదేని రకపు ఇతర పబ్లికు స్థలమునకు రెండు వందల మీటర్ల దూరములోపల ఉన్నట్టి

ఏదేని ఆవరణలో వ్యభిచారము సాగించుచో, ఆ వ్యక్తియు, ఏ వ్యక్తితో అట్టి వ్యభిచారము సాగించబడుచున్నదో ఆ వ్యక్తియు మూడు మాసములదాక ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపబడుదురు.

(1ఏ) ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన అపరాధము ఒక బిడ్డకు, లేక మైనరుకు సంబంధించినదైనయెడల, ఆ అపరాధముచేయు వ్యక్తి ఏడు సంవత్సరములకు తక్కువ కాని కాలావధికి, అయితే యావజ్జీవముగాని పది సంవత్సరముల దాక ఉండగల కాలావధికి రెంటిలో ఒక రకపు కారావాసముతోగాని శిక్షింపబడదగియుండును; మరియు జర్మానాకు కూడ పాత్రుడగును;

అయితే న్యాయస్థానము, తీర్పులో పేర్కొనబడు పర్యాప్తమైన మరియు ప్రత్యేకమైన కారణములనుబట్టి, ఏడు సంవత్సరముల కంటె తక్కువ కాలావధికి కారావాస శిక్ష విధించవచ్చును.

(2) ఏ వ్యక్తియైనను,-

(ఏ) ఏదేని పబ్లికు స్థలము యొక్క పాలకుడైయుండి వ్యభిచారులు, వారి వ్యాపార ప్రయోజనముల కొరకు అట్టి స్థలమునకు చేరుటకు, లేదా అందు ఉండుటకు ఎరిగియుండియు అనుమతించినచో; లేక

(బీ) ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడిన ఏదేని ఆవరణ యొక్క కౌలుదారు, లీజుదారు, ఆక్రమణదారు, లేదా దాని బాధ్యతగల వ్యక్తి అయియుండి, దానిని లేదా అందలి ఏదేని భాగమును వ్యభిచారము నిమిత్తమని ఎరిగియుండియు అందుకై ఉపయోగించుటకు అనుమతించినచో; లేక

(సీ) ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడిన ఏదేని ఆవరణ యొక్క సొంత దారు, లీజుదాత, లేదా యజమాని అయియుండి, లేదా అట్టి సొంతదారు, లీజుదాత, లేక యజమాని యొక్క ఏజెంటు అయియుండి, అది లేక అందలి ఏదేని భాగము వ్యభిచారము నిమిత్తము ఉపయోగింపబడునని ఎరిగియుండియు, దానిని లేక అందలి ఏదేని భాగమును అందుకై అద్దెకిచ్చినచో లేదా అట్లు ఉపయోగించుటలో బుద్ధిపూర్వకముగా పాల్గొనినచో,

అతడు మొదటిసారి దోషస్థాపితుడైనపుడు మూడు మాసముల దాక ఉండగల కాలావధికి కారావాసముతోగాని, రెండు వందల రూపాయల దాక ఉండగల జుర్మానాతో గాని, లేక ఈ రెండింటితోగాని శిక్షింపబడదగియుండును, రెండవసారి లేదా ఆ తరువాత దోషస్థాపితుడైన సందర్భములో, ఆరుమాసముల దాక ఉండగల కాలావధికి కారావాసము తోను, రెండు వందల రూపాయల దాక ఉండగల జుర్మానాతోను శిక్షింపబడును, మరియు ఆ పబ్లికు స్థలము లేక ఆవరణ ఒక హోటలు అయినచో, తత్సమయమున అమలునందున్న ఏదేని శాసనము క్రింద అట్టి హోటలు వర్తకమును సాగించుటకైన లైసెన్సు మూడు మాసములకన్న తక్కువకాకుండను, అయితే సంవత్సరము దాకా ఉండగల కాలావధిపాటు తాత్కాలికముగ నిలిపివేయబడుటకు కూడ పాత్రమైయుండును:

అయితే ఈ ఉపపరిచ్ఛేదము క్రింద చేయబడిన అపరాధము హోటలులో ఒక బిడ్డకు, లేక మైనరుకు సంబంధించినదైనచో, అట్టి లైసెన్సు రద్దు చేయబడుటకు కూడ పాత్రమైయుండును.

<u>విశదీకరణము</u>:- ఈ ఉపపరిచ్ఛేదము నిమిత్తము "హోటలు" అను పదము హోటలు రాబడుల పన్ను చట్టము, 1980 యొక్క 2వ పరిచ్ఛేదపు ఖండము (6)

(3) రాజ్యప్రభుత్వము, రాజ్యమునందలి ఏదేని ప్రాంతమునకు, లేక ప్రాంతములకు తరుచు వచ్చుచుండు వ్యక్తుల తరహాలను, అచట ఉన్నట్టి జనుల స్వభావమును, జనసాంద్రతను మరియు ఇతర సంబద్ధ విషయములను దృష్టి యందుంచుకొని రాజపత్రములో అధిసూచన ద్వారా అందు నిర్దిష్టపరచినట్టి ప్రాంతములో, లేక ప్రాంతములలో వ్యభిచారము సాగించరాదని ఆదేశించవచ్చును.

(4) ఏదేని ప్రాంతము, లేదా ప్రాంతముల విషయములో ఉపపరిచ్ఛేదము (3) క్రింద అధిసూచన జారీచేయబడినయెడల, రాజ్యప్రభుత్వము అట్టి ప్రాంతము లేదా ప్రాంతముల హద్దులను అధిసూచనలో తగినంత స్పష్టముగ వివరించవలెను.

(5) అట్టి అధిసూచన ఏదియు, దానిని జారీచేసిన తేదీ తరువాత తొంబది దినముల కాలావధి ముగియుటకు పూర్వము ఏ తేదీ నుండియైనను అమలులోనికి వచ్చునట్లుగా జారీచేయబడరాదు.

వ్యభిచారము నిమిత్తమై ప్రలోభపెట్టుట, లేక హొందు కోరుట.

8. ఏదేని పబ్లికు స్థలములో గాని, ఏదేని పబ్లికు స్థలమునకు కనుచూపు మేరలో గాని ఉండి, ఏదేని భవనము లేక ఇంటి లోపలనుండియైనను కాకున్నను, తాను కాన్పించునట్లు, లేక తాను చెప్పునది వినబడునట్లు, ఎవరైనను–

(ఏ) మాటల లేక సంజ్ఞల ద్వారానైనను, ఒక భవనపు కిటికీ లేక ఇంటి కిటికీ ప్రక్కన, లేక దాని బాల్కనీలో కూర్చొని ఉండిగాని, మరే యితర విధముగ గాని బుద్ధిపూర్వకముగా తన శరీరమును కనబరచుట ద్వారానైనను, అన్యథా అయినను, వ్యభిచారము నిమిత్తమై ఏ వ్యక్తినైనను మరులుగొలుపుచో, లేక మరులుగొలుపుటకు ప్రయత్నించుచో, లేక అతని దృష్టిని ఆకర్షించుచో, లేక ఆకర్షించుటకు ప్రయత్నించుచో; లేక

(బీ) వ్యభిచారము నిమిత్తమై ఏ వ్యక్తినైనను హొందుగోరుచో లేదా పీడించుచో, లేక అట్టి పబ్లికు స్థలమునకు సమీపములో నివసించుచున్న లేదా అట్టి పబ్లికు స్థలము గుండా పోవుచున్న వ్యక్తులకు ఆటంకము, లేదా చికాకు కలిగించు రీతిగాగాని, జనుల సభ్యతకు భంగము కలిగించు రీతిగాగాని తారాడుచో లేదా వ్యవహరించుచో

మొదటిసారి దోషస్థాపన జరిగినమీదట ఆరుమాసముల దాక ఉండగల కాలావధికి కారావాసముతోగాని, లేక ఐదు వందల రూపాయల దాక ఉండగల జుర్మానాతోగాని, లేక ఈ రెండింటితోగాన శిక్షింపబడదగియుండును; రెండవసారి లేదా ఆ తరువాత దోషస్థాపన జరిగినపుడు ఒక సంవత్సరము దాక ఉండగల కాలావధికి కారావాసముతోను, అయిదు వందల రూపాయల దాక ఉండగల జుర్మానాతో కూడను శిక్షింపబడదగియుండును:

అయితే ఈ పరిచ్ఛేదము క్రింది అపరాధమును పురుషుడు చేసినయెడల ఏడు దినములకు తక్కువకాకుండను, అయితే మూడు మాసముల దాకా ఉండగల కాలావధికి కారావాసముతో శిక్షింపబడదగియుండును.

అభిరక్ష యందున్న వ్యక్తిని ప్రలోభ పెట్టుట.

9. ఎవరేని వ్యక్తి యొక్క అభిరక్షను, బాధ్యతను, లేక అవేక్షణను, లేక ఆ వ్యక్తిపై అధికారము వినియోగించదగిన స్థితిని కలిగియుండి ఆ వ్యక్తిని వ్యభిచారమునకై ప్రలోభపెట్టుటకు కారకుడగు, లేక తోడ్పడు, లేక దుష్ప్రేరణ చేయు ఏ వ్యక్తియైనను–

దోషస్థాపితుడైన మీదట "ఏడు సంవత్సరములకు తక్కువ కాని కాలావధికి, అయితే యావజ్జీవము గాని, పది సంవత్సరముల దాకా గాని ఉండగల కాలావధికి

అయితే న్యాయస్థానము, తీర్పులో పేర్కొనబడు పర్యాప్తమైన మరియు ప్రత్యేకమైన కారణములనుబట్టి, ఏడు సంవత్సరముల కంటె తక్కువ కాలావధికి కారావాస శిక్ష విధించవచ్చును.

(2) x x x x x x x x

10. x x x x x x x x x

సంస్కరణ సంస్థలో నిరోధించుట.

10-ఏ. (1) (ఏ) ఒక స్త్రీ 7వ పరిచ్ఛేదము, లేక 8వ పరిచ్ఛేదము క్రింద అపరాధము చేసినదని నిశ్చయింపబడినయెడల, మరియు

(బీ) ఆ అపరాధి శీలము, ఆరోగ్య స్థితి, మానసిక స్థితి మరియు కేసు యొక్క యితర పరిస్థితులనుబట్టి, ఆమెను సంస్కరించుటకై అవసరమైనంత కాలావధి పాటు, అందుకు దోహదపడునట్టి బోధన, క్రమశిక్షణల కొరకు ఆమెను నిరోధించి యుంచుట ఉపయుక్తమగునెడల;

కారావాసదండనకు బదులు, రెండు సంవత్సరములకు తక్కువకాకుండ, అయిదు సంవత్సరములకు మించకుండ న్యాయస్థానము సబబని తలచునట్టి కాలావధి పాటు ఆమెను సంస్కరణ సంస్థలో నిరోధించుటకై న్యాయస్థానము ఉత్తరువు చేయుట శాసనసమ్మతమైయుండును:

అయితే, అట్టి ఉత్తరువు చేయుటకు పూర్వము-

(i) ఆకర్ణింపబడుటకై అపరాధికి న్యాయస్థానము ఒక అవకాశమును ఈయవలెను, మరియు ఆ కేసు అట్టి సంస్థలో చికిత్సచేయదగినదా అను విషయమును గురించి న్యాయస్థానమునకు అపరాధి చేసిన ఏదేని విన్నపమునేకాక అపరాధుల పరివీక్షణ చట్టము, 1958 క్రింద నియమింపబడిన పరివీక్షణాధికారి రిపోర్టును కూడ పర్యాలోచించవలెను; మరియు

1958లోని 20వ చట్టము.

(ii) అపరాధి శీలము, ఆరోగ్య స్థితి, మానసిక స్థితి మరియు కేసు యొక్క యితర పరిస్థితులనుబట్టి పైన చెప్పబడిన బోధన, క్రమశిక్షణల వలన అపరాధికి మేలు కలుగగలదని తాను అభిప్రాయపడినట్లు న్యాయస్థానము వ్రాసిఉంచవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (3) యొక్క నిబంధనలకు లోబడి, ఉపపరిచ్ఛేదము (1) క్రింది నిరోధపుటుత్తరువు ఎంత కాలావధివరకు నిరోధించియుంచవలెనని ఉన్నదో అంత కాలావధివరకు కారావాస దండనోత్తరువైయుండిన ఏట్లో అట్లే అపీలు, నిర్దేశము, మరియు పునరీక్షణలకు సంబంధించి క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో గల నిబంధనలు, అపీలు ఫైలు చేయవలసినట్టి కాలపరిమితిని గూర్చి కాలపరిమితి చట్టము, 1963లో గల నిబంధనలు దానికి వర్తించును.

1974 లోని 2వ చట్టము.
1963 లోని 36వ చట్టము.

(3) ఈ విషయమున చేయబడెడు నియమములకు లోబడి సంస్కరణ సంస్థలో నిరోధించియుంచవలెనను ఉత్తరువుచేసిన తేదీనుండి ఆరు మాసములు ముగిసిన పిమ్మట ఎప్పుడైనను, రాజ్యప్రభుత్వము, లేక ఈ విషయమున ప్రాధికారము పొందిన ప్రాధికారి, అపరాధి కష్టపడి ఉపయోగకరమైన జీవితమును గడుపునని అభిప్రాయపడినచో ఆ ప్రభుత్వము, లేక ఆ ప్రాధికారి షరతులు లేకుండాగాని, యుక్తమైనవని తాను భావించునట్టి షరతులతోగాని, అట్టి సంస్థనుండి విడుదలచేసి విహితప్రరూపములో ఆ వ్యక్తికి వ్రాతమూలకమైన లైసెన్సు నొసగవచ్చును.

(4) ఏ షరతులపై ఉపపరిచ్ఛేదము (3) క్రింద అపరాధిని విడుదలచేయుట జరిగినదో ఆ షరతులలో అపరాధి నివాసమునకును, అపరాధి కార్యకలాపములపైనను, రాకపోకలపైనను చేయవలసిన

11. (1) ఏ వ్యక్తియైనను–

అంతకుపూర్వము దోషస్థాపన జరిగిన అపరాధులు తమ చిరునామాలను తెలియజేయవలసి యుండుట.

(ఏ) రెండు సంవత్సరములు, లేక అంతకు మించిన కాలావధిపాటు కారావాసముతో ఈ చట్టము క్రింద శిక్షింపదగినట్టి లేక భారత శిక్షా స్మృతి యొక్క 363వ పరిచ్ఛేదము, 365వ పరిచ్ఛేదము, 366వ పరిచ్ఛేదము, 366–ఏ పరిచ్ఛేదము, 366–బీ పరిచ్ఛేదము, 367వ పరిచ్ఛేదము, 368వ పరిచ్ఛేదము, 370వ పరిచ్ఛేదము, 371వ పరిచ్ఛేదము, 372వ పరిచ్ఛేదము లేక 373వ పరిచ్ఛేదము క్రింద శిక్షింపదగినట్టి అపరాధమునకు భారత దేశములోని న్యాయస్థానముచే, లేక

(బీ) ఏ అపరాధము భారత దేశములో చేయబడియుండినచో ఈ చట్టము క్రింద గాని, పైన చెప్పబడినట్టి పరిచ్ఛేదములలో ఏదేని ఒక దాని క్రింద గాని అదే కాలావధి వరకు కారావాసముతో శిక్షింపదగియుండునో ఆ అపరాధమునకై ఏదేని యితర దేశములోని న్యాయస్థానముచే, లేక ట్రిబ్యునలుచే,

దోషస్థాపన జరిగియుండి కారాగారము నుండి విడుదలైన తరువాత అయిదు సంవత్సరముల కాలావధి లోపల ఈ చట్టము క్రింద గాని, ఆ పరిచ్ఛేదములలో ఏదేని ఒక దాని క్రింద గాని రెండు సంవత్సరములు, లేక అంతకు మించిన కాలావధిపాటు కారావాసముతో శిక్షింపదగిన ఏదేని అపరాధమునకు న్యాయస్థానముచే మరల దోషస్థాపితుడైనప్పుడు, అట్టి న్యాయస్థానము సబబని తలచినచో, ఆ వ్యక్తికి కారావాస దండన విధించు సమయమున, అతడు విడుదలైన తరువాత అతని నివాసమును, అక్కడ నుండి మారినప్పుడు మారిన నివాసమును, లేక అట్టి నివాసములో ఉండకుండా పోయినప్పుడు ఆ విషయమును గూర్చి, ఆ దండన ముగిసిన తేదీ నుండి ఐదు సంవత్సరములకు మించని కాలావధి వరకు 23వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన నియమముల ననుసరించి తెలియజేయుచుండవలసినదని కూడ ఉత్తరువు చేయవచ్చును.

(2) అపీలులో గాని, అన్యథాగాని అట్టి దోషస్థాపన త్రోసివేయబడినచో అట్టి ఉత్తరువు ప్రభావశూన్యమైనదగును.

(3) ఈ పరిచ్ఛేదము క్రింది ఉత్తరువును అపీలు న్యాయస్థానము కూడ చేయ వచ్చును లేదా పునరీక్షణాధికారములను వినియోగించుచున్నప్పుడు ఉన్నత న్యాయస్థానము కూడ చేయవచ్చును.

(4) ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడిన ఏ నియమమునైనను ఉల్లంఘించినట్లు ఆరోపణకు గురియైన ఏ వ్యక్తినైనను, కడపట అతని నివాసమని తెలుపబడిన స్థలము ఏ జిల్లాలో ఉన్నదో ఆ జిల్లాలోని సమర్థ అధికారిత గల మేజిస్ట్రేటు విచారణ చేయవచ్చును.

12. x x x x x x x x

13. (1) ఈ విషయమున రాజ్య ప్రభుత్వము నిర్దిష్టపరచునట్టి ప్రతియొక ప్రాంతములో ఈ చట్టము క్రింది అపరాధముల విషయమున చర్య తీసికొనుటకై, ఆ ప్రాంతమునకు ఒక ప్రత్యేక పోలీసు అధికారిని రాజ్య ప్రభుత్వము గాని దాని తరఫున గాని నియమించవలెను.

ప్రత్యేక పోలీసు అధికారి మరియు సలహా సంఘము

(2) ఆ ప్రత్యేక పోలీసు అధికారి పోలీసు ఇన్స్పెక్టరు కంటె తక్కువ హోదా కల వాడై ఉండరాదు.

(2–ఏ) జిల్లా మేజిస్ట్రేటు, ప్రత్యేకమైన కేసుల విషయమునగాని, ప్రత్యేక వర్గములకు చెందిన కేసుల విషయమునగాని, సాధారణముగా కేసుల విషయమునగాని, ఈ చట్టము ద్వారా, లేక ఈ చట్టము క్రింద ప్రత్యేక పోలీసు అధికారికి ఒసగబడిన అధికారములనన్నింటినైనను లేక వాటిలో వేటినైనను పదవీ విరమణ చేసిన ఎవరేని పోలీసు లేక మిలిటరీ అధికారికి ఒసగుట అవశ్యకమనిగాని, ఉపయుక్తమనిగాని

అయితే అట్టి ఏ అధికారమునైనను-

(ఏ) పదవీ విరమణ చేసిన పోలీసు అధికారికి - అతడు పదవీ విరమణ చేసిన సమయమున ఇన్‌స్పెక్టరు కంటె తక్కువ హోదాకానట్టి పదవిలో ఉండియున్ననే తప్ప,

(బీ) పదవీ విరమణ చేసిన మిలిటరీ అధికారికి - అతడు పదవీ విరమణ చేసిన సమయమున కమీషన్డు ఆఫీసరు కంటె తక్కువ హోదా కానట్టి పదవిలో ఉండియున్ననే తప్ప,

ఒసగరాదు.

(3) ఈ చట్టము క్రింది అపరాధములకు సంబంధించి తన కృత్యములను సమర్థవంతముగా నిర్వర్తించుటకై-

(ఏ) ఒక ప్రాంతపు ప్రత్యేక పోలీసు అధికారికి, రాజ్యప్రభుత్వము సబబని తలచునంత మంది అధీనస్థ పోలీసు అధికారులు (ఆచరణ సాధ్యమైన చోటనెల్లను స్త్రీ పోలీసు అధికారులతో సహా) సహాయపడవలెను.

(బీ) ఈ చట్టము పనిచేయు తీరును గురించి సాధారణ ప్రాముఖ్యముగల ప్రశ్నలపై ప్రత్యేక పోలీసు అధికారికి సలహానిచ్చుటకై (ఆచరణ సాధ్యమైన చోటనెల్లను స్త్రీ సాంఘిక సంక్షేమ కార్యకర్తలతో సహా) ఐదుగురికి మించకుండ ఆ ప్రాంతపు ప్రముఖ సాంఘిక సంక్షేమ కార్యకర్తలతో కూడిన అనధికార సలహా సంఘమునొక దానిని రాజ్య ప్రభుత్వము అతనికి తోడ్పడునట్లు చేయవలెను.

(4) ఈ చట్టము క్రిందిది, లేక వ్యక్తులను లైంగిక శోషణకు గురి చేయుటకు సంబంధించి తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనము క్రిందిది అయియుండి ఒకటి కంటె ఎక్కువ రాజ్యములలో చేయబడిన ఏదేని అపరాధమును దర్యాప్తు చేయునిమిత్తము, దుర్వ్యాపార పోలీసు అధికారులుగా తగినంతమంది పోలీసు అధికారులను కేంద్ర ప్రభుత్వము నియమించవచ్చును. వారు, ఈ చట్టము క్రింద ప్రత్యేక పోలీసు అధికారులు వినియోగించదగిన అన్ని అధికారములను వినియోగించవలెను, అన్ని కృత్యములను నిర్వర్తించవలెను. అయితే మార్పు ఏమనగా - వారు యావద్భారత దేశము విషయములోను అట్టి అధికారములను వినియోగించవలెను, అట్టి కృత్యములను నిర్వహించవలెను.

అపరాధములు సంజ్ఞేయమైనవై యుండుట. 1974 లోని 2వ చట్టము.

14. క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికిని, ఈ చట్టము క్రింద శిక్షింపదగిన ఏ అపరాధమునైనను ఆ స్మృతి భావపరిధిలో సంజ్ఞేయమైన అపరాధముగా భావింపవలెను:

అయితే, ఆ స్మృతిలో ఏమి ఉన్నప్పటికిని,-

(i) ప్రత్యేక పోలీసు అధికారియైనను, లేక అతని ఆదేశానుసారముగనైనను, మార్గదర్శకత్వము క్రిందనైనను, లేక అతని పూర్వామోదమునకులోబడియైనను మాత్రమే వారంటు లేకుండా అరెస్టు చేయవచ్చును;

(ii) ఈ చట్టము క్రింది అపరాధమునకై ఏ వ్యక్తినైనను, ప్రత్యేక పోలీసు అధికారి తన పరోక్షమున వారంటు లేకుండ అరెస్టు చేయవలసినదిగా తన అధీనస్థ అధికారినెవరినైనను కోరినప్పుడు, అరెస్టు చేయబడవలసిన వ్యక్తిని, ఏ అపరాధమునకై అరెస్టు జరుగుచున్నదో ఆ అపరాధమును నిర్దిష్టపరచుచు వ్రాత మూలక ఉత్తరువును అతడు ఆ అధీనస్థ అధికారికి ఈయవలెను; ఆ అధీనస్థ అధికారి ఆ వ్యక్తిని అరెస్టు చేయుటకు పూర్వము ఆ ఉత్తరువు నందలి సారాంశమును అతనికి

(iii) ప్రత్యేక పోలీసు అధికారిచే ప్రత్యేకముగా ప్రాధికారము పొంది నట్టియు, సబ్-ఇన్‌స్పెక్టరు కంటె తక్కువ హోదా కలవాడు కానట్టియు ఏ పోలీసు అధికారియైనను, ప్రత్యేక పోలీసు అధికారి యొక్క ఉత్తరువును పొందుటలో కలుగు జాప్యము మూలముగ ఈ చట్టము క్రింది ఏదేని అపరాధమునకు సంబంధించిన ముఖ్య మైన సాక్ష్యమేదైనను నాశమొనర్చబడగలదని, లేక మరుగు పరచబడగలదని, లేక అపరాధము చేసిన లేదా చేసినట్లు అనుమానింపబడు వ్యక్తి తప్పించుకొని పోగలడని విశ్వసించుటకు తనకు కారణముండునో, లేక అట్టి వ్యక్తి పేరు మరియు చిరునామా తెలియనిచో, లేక తప్పుడు పేరు, లేక తప్పుడు చిరునామా ఇచ్చినట్లు అనుమానించుటకు కారణముండునో, సంబంధిత వ్యక్తిని అట్టి ఉత్తరువు లేకుండ అరెస్టు చేయవచ్చును. కాని అట్టి సందర్భములో అరెస్టును గూర్చియు, ఎటువంటి పరిస్థితులలో ఆ అరెస్టు జరిగినదో ఆ పరిస్థితులను గూర్చియు వీలైనంత తొందరగా అతడు ప్రత్యేక పోలీసు అధికారికి రిపోర్టు చేయవలెను.

15. (1) తత్సమయమున అమలునందున్న ఏదేని యితర శాసనములో ఏమి ఉన్నప్పటికిని, ఏదేని ఆవరణలో నివసించుచున్న వ్యక్తి విషయమున ఈ చట్టము క్రింద శిక్షింపదగిన అపరాధము చేయబడినదనియు లేక చేయబడుచున్నదనియు, వారంటు పొంది సోదా చేయుట వలన అనుచితమైన జాప్యము కలుగుననియు విశ్వసించుటకు ప్రత్యేక పోలీసు అధికారికి, లేక సందర్భానుసారముగ దుర్వ్యాపార పోలీసు అధికారికి యుక్తమైన ఆధారము లున్నప్పుడెల్లను, అట్టి అధికారి, అట్లు విశ్వసించుటకు తనకు గల కారణములను వ్రాసియుంచిన పిమ్మట, అట్టి ఆవరణలో వారంటు లేకుండా ప్రవేశించి, సోదా చేయవచ్చును. వారంటు లేకుండా సోదాచేయుట.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద సోదా చేయుటకు పూర్వము, ఆ సోదా చేయునప్పుడు హాజరై, అందుకు సాక్షులుగా ఉండుటకై సోదా చేయవలసిన స్థలము ఏ వాడలో ఉన్నదో ఆ వాడలో నివసించు గౌరవనీయులైన వ్యక్తులనిద్దరిని, లేక అంతకెక్కువ మందిని (వారిలో కనీసము ఒకరు స్త్రీ అయియుండవలెను) ప్రత్యేక పోలీసు అధికారి, లేక సందర్భానుసారముగ దుర్వ్యాపార పోలీసు అధికారి పిలిపించ వలెను. అట్లు చేయుటకై వారికి గాని, వారిలో ఎవరికైనను గాని వ్రాతమూలక ఉత్తరువు జారీ చేయవచ్చును;

అయితే గౌరవనీయులైన నివాసస్థులు, సోదా చేయబడవలసిన స్థలము ఉన్నట్టి ప్రాంతములోని వారే కావలెనను కట్టడి, ఆ సోదా చేయునపుడు హాజరై సాక్షిగా ఉండవలెనని కోరబడు స్త్రీకి వర్తించదు.

(3) ఈ పరిచ్ఛేదము క్రింద సోదా చేయునప్పుడు హాజరై, అందుకు సాక్షిగా ఉండవలెనని తనకు అందజేయబడినట్టి, లేక ఈయజూపబడినట్టి వ్రాతమూలక ఉత్తరువు ద్వారా పిలువబడిన ఏ వ్యక్తియైనను, యుక్తమైన కారణము లేకుండ అట్లు చేయ నిరాకరించినప్పుడు, లేక నిర్లక్ష్యము చేసినప్పుడు ఆ వ్యక్తి భారత శిక్షా స్మృతి యొక్క 187వ పరిచ్ఛేదము క్రింది అపరాధమును చేసినట్లు భావింపబడును. 1860 లోని 45వ చట్టము.

(4) ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఏదేని ఆవరణలో ప్రవేశించు ప్రత్యేక పోలీసు అధికారి, లేక సందర్భానుసారముగా దుర్వ్యాపార పోలీసు అధికారి అందున్న వ్యక్తులందరిని అచ్చటి నుండి తరలించుటకు హక్కు కలిగియుండును.

(5) ప్రత్యేక పోలీసు అధికారి లేక సందర్భానుసారముగా దుర్వ్యాపార పోలీసు అధికారి ఉపపరిచ్ఛేదము (4) క్రింద వ్యక్తిని తరలించిన తరువాత, తత్క్షణమే సముచిత మేజిస్ట్రేటు సమక్షమున ఆ వ్యక్తిని హాజరు పరచవలెను.

(5-ఎ) ఉపపరిచ్ఛేదము (5) క్రింద మేజిస్ట్రేటు సమక్షమున హాజరుపరచబడిన ఏ వ్యక్తియైనను, అట్టి వ్యక్తి యొక్క వయస్సు నిర్ధారణ చేయు నిమిత్తము, లేక లైంగిక దురుపయోగమునకు గురిచేయబడిన ఫలితముగా కలిగిన ఏదేని హానిని గురించి, లేక లైంగికముగా సంక్రమించిన ఏవేని వ్యాధులు వుండుటను గురించి తెలుసుకొను నిమిత్తము రిజిస్ట్రీకృత వైద్యవృత్తిదారుచే పరీక్షింపబడవలెను.

*1956 లోని 102వ చట్టము.*

విశదీకరణము:- ఈ ఉపపరిచ్ఛేదములో, "రిజిస్ట్రీకృత వైద్యవృత్తిదారు" అను పదబంధమునకు భారత వైద్య పరిషత్తు చట్టము, 1956లో ఉన్న అర్థమే ఉండును.

(6) ప్రత్యేక పోలీసు అధికారి లేక సందర్భానుసారముగా దుర్వ్యాపార పోలీసు అధికారి మరియు సోదాలో పాల్గొనినట్టి లేక అందుకు హాజరై, సాక్షులుగా ఉన్నట్టి యితర వ్యక్తులు సోదాకు సంబంధించిగాని, అందు నిమిత్తమైగాని శాసనసమ్మతముగా జరిపిన దేని విషయమునందైనను, సివిలు, లేక క్రిమినలు చర్యలకు గురిచేయబడరాదు.

(6-ఎ) ఈ పరిచ్ఛేదము క్రింద సోదా చేయు ప్రత్యేక పోలీసు అధికారి వెంట, లేక సందర్భానుసారముగా, దుర్వ్యాపార పోలీసు అధికారి వెంట కనీసము ఇద్దరు స్త్రీ పోలీసు అధికారులుండవలెను. ఉపపరిచ్ఛేదము (4) క్రింద తరలించబడిన ఎవరేని స్త్రీని లేక బాలికను పరిప్రశ్నించవలసివచ్చినపుడు, స్త్రీ పోలీసు అధికారియే అట్లు పరిప్రశ్నించవలెను. స్త్రీ పోలీసు అధికారి ఎవరును అందుబాటులో లేనిచో ఏదేని గుర్తింపు పొందిన సంక్షేమ సంస్థ, లేక వ్యవస్థ యొక్క సభ్యురాలి సమక్షములో మాత్రమే పరిప్రశ్నించుట జరగవలెను.

విశదీకరణము:- ఈ పరిచ్ఛేదము మరియు 17-ఎ పరిచ్ఛేదముల నిమిత్తము "గుర్తింపు పొందిన సంక్షేమ సంస్థ, లేక వ్యవస్థ" అనగా రాజ్యప్రభుత్వము ఈ విషయమున గుర్తించునట్టి సంస్థ, లేక వ్యవస్థ అని అర్థము.

*1974 లోని 2వ చట్టము.*

(7) క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క నిబంధనలు, ఆ స్మృతి యొక్క 94వ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన వారంటు ప్రాధికారము క్రింద చేసిన ఏదేని సోదాకు ఎట్లు వర్తించునో అట్లే ఈ పరిచ్ఛేదము క్రింద చేసిన ఏ సోదాకైనను, వీలైనంతమేరకు, వర్తించును.

*వ్యక్తిని కాపాడుట.*

16. (1) పోలీసుల నుండి గాని, ఈ విషయమున రాజ్యప్రభుత్వముచే ప్రాధికారము పొందిన ఎవరేని ఇతర వ్యక్తి నుండి గాని, అన్యథాగాని అందిన సమాచారమునుబట్టి, ఎవరేని వ్యక్తి ఏదేని వ్యభిచార గృహములో నివసించుచున్నట్లు, లేక వ్యభిచారము సాగించుచున్నట్లు, లేక సాగించుటకు గురిచేయబడుచున్నట్లు విశ్వసించుటకు మేజిస్ట్రేటుకు కారణమువున్నయెడల, ఆ మేజిస్ట్రేటు సబ్-ఇన్‌స్పెక్టరు కంటె తక్కువ కాని హోదాగల పోలీసు అధికారిని, అట్టి వ్యభిచార గృహములో ప్రవేశించి, అచటి నుండి అట్టి వ్యక్తిని తరలించి తన సమక్షమున హాజరు పరచుమని ఆదేశించవచ్చును.

(2) పోలీసు అధికారి, ఆ వ్యక్తిని తరలించిన తరువాత, ఉత్తరువు జారీచేసిన మేజిస్ట్రేటు సమక్షమున వెంటనే హాజరు పరచవలెను.

*15వ పరిచ్ఛేదము క్రింద తరలించబడిన, లేక 16వ పరిచ్ఛేదము క్రింద కాపాడబడిన వ్యక్తుల మధ్యకాలిక*

17. (1) 15వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (4) క్రింద ఒక వ్యక్తిని తరలించిన ప్రత్యేక పోలీసు అధికారి, లేక 16వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఒక వ్యక్తిని కాపాడిన పోలీసు అధికారి 15వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (5) ద్వారా అపేక్షించబడినట్లు సముచిత మేజిస్ట్రేటు సమక్షమున గాని, 16వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఉత్తరువు జారీచేసిన మేజిస్ట్రేటు సమక్షమునగాని, ఆ వ్యక్తిని ఏ కారణమువలననైనను హాజరు పరచజాలకపోయినపుడు, అతడు అత్యంత

సమీపమునగల ఏ తరగతి మేజిస్ట్రేటు సమక్షముననైనను ఆ వ్యక్తిని హాజరుపరచవలెను: ఆ మేజిస్ట్రేటు, సముచిత మేజిస్ట్రేటు సమక్షమునగాని, సందర్భానుసారముగ ఉత్తరువు జారీచేసిన మేజిస్ట్రేటు సమక్షమున గాని హాజరుపరచబడునంత వరకు ఆ వ్యక్తి యొక్క సురక్షితాభిరక్ష కొరకు తాను యుక్తమని భావించునట్టి ఉత్తరువులను ఈయవచ్చును:

అయితే, ఏ వ్యక్తినైనను–

(i) ఈ ఉపపరిచ్ఛేదము క్రింది ఉత్తరువు తేదీనుండి పది దినములకు మించు కాలావధివరకు, ఈ ఉపపరిచ్ఛేదము క్రింద అభిరక్షలో నిరోధించియుంచరాదు; లేక

(ii) కీడు కలిగించగల ప్రభావమునకు గురిచేయు వ్యక్తియొక్క అభిరక్షకు తిరిగి అప్పగించరాదు, లేక అతని అభిరక్షలో ఉంచరాదు.

(2) 15వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (5) క్రింద సముచిత మేజిస్ట్రేటు సమక్షమునగాని, 16వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) క్రింద మేజిస్ట్రేటు సమక్షమునగాని వ్యక్తిని హాజరుపరచినపుడు, ఆ మేజిస్ట్రేటు, ఆకర్ణింపబడుటకు ఆ వ్యక్తికి అవకాశము ఇచ్చిన పిమ్మట, 16వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద అందిన సమాచారపు నిజానిజములను, ఆ వ్యక్తి వయస్సును, శీలమును మరియు పూర్వపు నడతను, ఆ వ్యక్తి బాధ్యతవహించుటకు ఆ వ్యక్తి తల్లిదండ్రుల, సంరక్షకుని లేక భర్తయొక్క యోగ్యతను మరియు ఆ వ్యక్తిని ఇంటికి పంపినచో ఆ ఇంటి పరిస్థితులు ఆ వ్యక్తిపై ఎట్టి ప్రభావమును కలిగించగలవో దాని స్వభావమును గూర్చి పరిశీలన చేయించవలెను; ఇందు నిమిత్తమై, పైన చెప్పబడిన పరిస్థితులను, ఆ వ్యక్తి వ్యక్తిత్వమును, పునరావాసపు భవిష్యదవకాశములను గూర్చి పరిశీలించవలసినదని అపరాధుల పరివీక్షణ చట్టము, 1958 క్రింద నియమింపబడిన పరివీక్షణాధికారిని అతడు ఆదేశించవచ్చును. 1958 లోని 20వ చట్టము.

(3) మేజిస్ట్రేటు, ఉపపరిచ్ఛేదము (2) క్రింద కేసును గూర్చి పరిశీలన జరుగుచుండగా ఆ వ్యక్తి యొక్క సురక్షితాభిరక్ష కొరకు తాను యుక్తమని భావించునట్టి ఉత్తరువులను ఈయవచ్చును:

అయితే 16వ పరిచ్ఛేదము క్రింద కాపాడబడిన వ్యక్తి బిడ్డ, లేక మైనరు అయిన యెడల, మేజిస్ట్రేటు బిడ్డల సురక్షితాభిరక్షకొరకై, ఏదేని రాజ్యములో తత్సమయమున అమలునందున్న ఏదేని బాలల చట్టము క్రింద స్థాపించబడిన, లేక గుర్తింపుపొందిన ఏ సంస్థలోనైనను అట్టి బిడ్డను లేక మైనరును ఉంచవచ్చును:

అంతేకాక, ఏ వ్యక్తినైనను అట్టి ఉత్తరువు చేసిన తేదీ నుండి మూడు వారములకు మించు కాలావధిపాటు ఇందు నిమిత్తము అభిరక్షలో ఉంచరాదు మరియు ఏ వ్యక్తినైనను, కీడుకలిగించగల ప్రభావమునకు గురిచేయు వ్యక్తియొక్క అభిరక్షలో ఉంచరాదు.

(4) ఉపపరిచ్ఛేదము (2) క్రింద అపేక్షింపబడినట్లు పరిశీలన జరిగిన పిమ్మట,–

(ఏ) అందిన సమాచారము నిజమేననియు;

(బీ) ఆ వ్యక్తికి అవేక్షణ, సంరక్షణలు అవసరమనియు,

మేజిస్ట్రేటు రూఢిగా అభిప్రాయపడినయెడల, అతడు ఉపపరిచ్ఛేదము (5) యొక్క నిబంధనలకు లోబడి, ఉత్తరువులో నిర్దిష్టపరచబడినట్లు ఒక సంవత్సరమునకు తక్కువ కాకుండ మూడు సంవత్సరములకు మించని కాలావధిపాటు సంరక్షణ

సదనము నందు గాని, వ్రాసియుంచవలసిన కారణములనుబట్టి తాను తగినదని భావించు ఇతర అభిరక్షయందుగాని అట్టి వ్యక్తిని నిరోధించియుంచవలెనని ఉత్తరువు చేయవచ్చును:

అయితే, ఆ వ్యక్తిని, ఆ వ్యక్తి చెందిన మతమున కంటె భిన్నమైన మతమునకు చెందిన వ్యక్తి, లేక వ్యక్తుల నికాయము యొక్క అభిరక్షలో అట్లు ఉంచరాదు; (మూడు సంవత్సరములకు మించని కాలావధిపాటు అమలునందుండు బాండును వ్రాసి ఈయవలెనని సంరక్షణ సదనము బాధ్యత వహించిన వ్యక్తులను, ఆ వ్యక్తి యొక్క అభిరక్ష అప్పగింపబడిన వారిని కోరవచ్చును)· ఆవశ్యకమైయుండి మరియు సాధ్యమైనయెడల అందు న్యాయస్థానము నియమించిన వ్యక్తిచేయు పర్యవేక్షణముతోపాటు ఆ వ్యక్తికి సముచిత అవేక్షణము, సంరక్షకత్వము, విద్య, శిక్షణ, వైద్య మరియు మానసిక చికిత్సలను సమకూర్చుటకు సంబంధించిన ఆదేశముల ప్రకారము వచనబంధములు ఉండవచ్చును·

(5) మేజిస్ట్రేటు, ఉపపరిచ్ఛేదము (2) క్రింద తన కృత్యములను నిర్వహించుటలో తనకు సహాయపడుటకై గౌరవనీయులైన అయిదుగురు వ్యక్తుల (పేనల్)ను సమనుచేయవచ్చును. వీరిలో ఆచరణ సాధ్యమైనపుడెల్లను ముగ్గురు స్త్రీలు ఉండవలెను; ఇందు నిమిత్తమై, వ్యక్తుల అనైతిక వ్యాపారమును అణచు రంగము నందు అనుభవజ్ఞులైన సాంఘిక సంక్షేమ కార్యకర్తల యొక్క, ప్రత్యేకించి స్త్రీ సాంఘిక సంక్షేమ కార్యకర్తల యొక్క జాబితాను ఉంచుకొనవలెను·

(6) ఉపపరిచ్ఛేదము (4) క్రింద చేయబడిన ఉత్తరువుపై సెషను న్యాయ స్థానమునకు అపీలు ఉండును, అట్టి అపీలుపై దాని నిర్ణయము అంతిమమైనదై యుండును·

16వ పరిచ్ఛేదము క్రింద కాపాడ బడిన వ్యక్తులను తల్లిదండ్రులవద్ద లేక సంరక్షకుల వద్ద వుంచుటకు పూర్వము పాటించ వలసిన షరతులు·

17-ఏ· 17వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2)లో ఏమియున్నప్పటికిని, 17వ పరిచ్ఛేదము క్రింద పరిశీలన జరుపు మేజిస్ట్రేటు, 16వ పరిచ్ఛేదము క్రింద కాపాడబడిన ఎవరేని వ్యక్తిని తల్లిదండ్రులకు, సంరక్షకునికి, లేక భర్తకు అప్పగించుటకై ఉత్తరువు చేయుటకు పూర్వము, అట్టి వ్యక్తిని ఉంచుటకు ఆ తల్లిదండ్రుల, సంరక్షకుని, లేక భర్త యొక్క సామర్థ్యమును గురించియు, లేక వారు అసలైన వారేనా అనుదానిని గురించియు గుర్తింపు పొందిన సంక్షేమ సంస్థచే, లేక వ్యవస్థచే దర్యాప్తు జరిపించి రూఢిచేసికొనవచ్చును·

వ్యభిచార గృహములను మూసివేయుట, ఆ ఆవరణల నుండి అపరాధులను వెళ్లగొట్టుట·

18· (1) మేజిస్ట్రేటు, 7వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడిన ఏదేని పబ్లికు స్థలమునుండి రెండు వందల మీటర్ల దూరములోపలగల ఏదేని ఇల్లు, గది, స్థలము, లేక అందలి ఏదేని భాగమును ఏ వ్యక్తియైనను వ్యభిచార గృహముగ నడుపుచున్నాడని, లేక ఉపయోగించుచున్నాడని లేదా వ్యభిచారులు తమ వ్యాపారమును సాగించుటకు ఉపయోగించుచున్నారని పోలీసుల నుండి గాని అన్యథాగాని సమాచారము అందిన మీదట, దానిని అనుచితముగ ఉపయోగించుచున్నందుకై ఎందుకు జప్తు చేయ కూడదో నోటీసు అందిన ఏడు దినములలోపల కారణము చూపవలెనని, అట్టి ఇల్లు, గది, స్థలము, లేక అందలి భాగము యొక్క సొంతదారుకు, లీజుదాతకు లేక యజమానికి లేదా అట్టి సొంతదారు, కౌలుదాత, లేక యజమాని యొక్క ఏజెంటుకు, లేదా అట్టి ఇల్లు, గది, స్థలము, లేక అందలి భాగము యొక్క అద్దెదారుకు లీజుదారుకు, లేక ఆక్రమణదారుకు, లేక దాని బాధ్యతగల ఎవరేని ఇతర వ్యక్తికి నోటీసు ఈయవచ్చును; సంబంధిత వ్యక్తిని ఆకర్ణించిన పిమ్మట, ఆ ఇల్లు, గది, స్థలము, లేక అందలి భాగమును వ్యభిచార గృహముగా గాని, వ్యభిచారము సాగించుటకు గాని ఉపయోగించుచున్నట్లు మేజిస్ట్రేటుకు రూఢియైనచో—

(ఏ) ఉత్తరువు చేసినప్పటినుండి ఏడు దినములలోపల ఆ ఇల్లు, గది, స్థలము, లేక అందలి భాగమునుండి ఆక్రమణదారును వెళ్లగొట్టవలెనని ఆదేశించుచు;

(బీ) ఉత్తరువు చేసిన వెంటనే ఒక సంవత్సరము కాలావధి లోపల, లేక 15వ పరిచ్ఛేదము క్రింద నోదాలో ఒక బిడ్డను, లేక మైనరును అట్టి ఇల్లు, గది, స్థలము, లేక అందలి భాగములో కనుగొనినయెడల, మూడు సంవత్సరముల కాలావధి లోపల, దానిని అద్దెకిచ్చుటకు పూర్వము, సొంతదారు, లీజుదాత, లేక యజమాని లేదా అట్టి సొంతదారు, లీజుదాత, లేక యజమాని యొక్క ఏజెంటు అందుకై మేజిస్ట్రేటు నుండి పూర్వామోదమును పొందవలెనని ఆదేశించుచు,

మేజిస్ట్రేటు ఉత్తరువు చేయవచ్చును:

అయితే సొంతదారుకు, లీజుదాతకు, లేక యజమానికి మరియు అట్టి సొంతదారు, లీజుదాత, లేక యజమాని యొక్క ఏజెంటుకు ఆ ఇల్లు, గది, స్థలము, లేక అందలి భాగము అనుచితముగ ఉపయోగించబడుచున్నట్లు తెలియదని మేజిస్ట్రేటు నిశ్చయించినచో, అతడు, అనుచితముగ ఉపయోగించుటకు అనుమతించిన వ్యక్తికి గాని, అతని మేలుకొరకు గాని ఆ ఇంటిని, గదిని, స్థలమును లేక అందలి భాగమును లీజుకీయరాదని, లేక అన్యథా స్వాధీనము చేయరాదని ఆదేశించుచు, దానిని సొంతదారుకు, లీజుదాతకు, లేక యజమానికి, లేదా అట్టి సొంతదారు, లీజుదాత, లేక యజమాని యొక్క ఏజెంటుకు తిరిగి ఇప్పించవచ్చును.

(2) 3వ పరిచ్ఛేదము, లేక 7వ పరిచ్ఛేదము క్రింద ఏదేని అపరాధము విషయమున ఒక వ్యక్తిపై దోషస్థాపన చేయు న్యాయస్థానము, ఉపపరిచ్ఛేదము (1) ద్వారా అపేక్షించబడినట్లు కారణమును చూపవలెనని అట్టి వ్యక్తికి తదుపరి నోటీసు నీయకుండనే ఆ ఉపపరిచ్ఛేదము క్రింద ఉత్తరువులు చేయవచ్చును.

(3) ఉపపరిచ్ఛేదము (1), లేక ఉపపరిచ్ఛేదము (2) క్రింద మేజిస్ట్రేటు, లేక న్యాయస్థానము చేసిన ఉత్తరువులపై అపీలు ఉండదు; ఏదేని సివిలు, లేక క్రిమినలు న్యాయస్థానపు ఉత్తరువు ద్వారా వాటిని నిలుపుదల చేయరాదు, లేక తీసివేయరాదు, మరియు ఒక సంవత్సరము, లేక సందర్భానుసారముగా మూడు సంవత్సరములు గడచిన పిమ్మట సదరు ఉత్తరువులు శాసనమాన్యత లేనివగును:

అయితే, 3వ పరిచ్ఛేదము, లేక 7వ పరిచ్ఛేదము క్రింద చేయబడిన దోషస్థాపనను, అట్టి ఇంటిని, గదిని, స్థలమును, లేక అందలి ఏదేని భాగమును వ్యభిచార గృహముగా నడుపుటలేదను, లేదా ఉపయోగించుటలేదను, లేక వ్యభిచారులు వారి వ్యాపారమును సాగించుటకై ఉపయోగించుటలేదను ఆధారముపై అపీలులో తీసి వేసిన యెడల ఉపపరిచ్ఛేదము (1) క్రింద విచారణ న్యాయస్థానముచే చేయబడిన ఏదేని ఉత్తరువును కూడ తీసివేయవలెను.

(4) తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో ఏమి ఉన్నప్పటికిని, మేజిస్ట్రేటు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఉత్తరువు చేసినప్పుడు లేక న్యాయస్థానము ఉపపరిచ్ఛేదము (2) క్రింద ఉత్తరువు చేసినప్పుడు ఆ సమయమున ఏ లీజు, లేక కరారు క్రింద ఆ ఇల్లు, గది, స్థలము, లేక అందలి భాగము ఆక్రమణలో ఉన్నదో, ఆ లీజు, లేక కరారు ప్రభావశూన్యమైనదై అమలుపరచ జాలనిదగును.

(5) సొంతదారు, లీజుదాత, లేక యజమాని గాని, అట్టి సొంతదారు, లీజుదాత, లేక యజమాని యొక్క ఏజెంటుగాని ఉపపరిచ్ఛేదము (1) యొక్క ఖండము (బీ) క్రింద ఈయబడిన ఆదేశమును పాటించనప్పుడు, అతడు అయిదు వందల రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపబడును, లేక అతడు ఆ ఉపపరిచ్ఛేదము నకు గల వినాయింపు క్రింద ఈయబడిన ఆదేశమును పాటించనప్పుడు, అతడు, 3వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (2) లోని ఖండము (బీ), లేక సందర్భానుసారముగ 7వ

సంరక్షణ సదనములో ఉంచబడుటకై లేక న్యాయ స్థానముచే అవేక్షణ, సంరక్షణల ఏర్పాటుకై దరఖాస్తు.

19. (1) వ్యభిచారము సాగించుచున్న, లేక వ్యభిచారము సాగించుటకు గురి చేయబడుచున్న ఎవరేని వ్యక్తి, తాను ఏ మేజిస్ట్రేటు అధికారితా పరిధి స్థానిక హద్దులలో వ్యభిచారము సాగించుట, లేక సాగించుటకు గురిచేయబడుట జరుగుచున్నదో, ఆ మేజిస్ట్రేటుకు–

(ఏ) తనను సంరక్షణ సదనములో ఉంచవలసినదని, లేక

(బీ) తనకు ఉపపరిచ్ఛేదము (3)లో నిర్దిష్టపరచిన రీతిలో న్యాయస్థానముచే అవేక్షణ, సంరక్షణలకై ఏర్పాటులు చేయవలసినదని ఉత్తరువు కొరకు దరఖాస్తు చేసుకొనవచ్చును.

(2) ఆ మేజిస్ట్రేటు, ఉపపరిచ్ఛేదము (3) క్రింద పరిశీలన జరుగుచుండగా, ఆ కేసు పరిస్థితులను దృష్టియందుంచుకొని ఆ వ్యక్తిని తాను యుక్తమని తలచునట్టి అభిరక్షలో ఉంచవలసినదని ఆదేశించవచ్చును.

1958 లోని 20వ చట్టము.

(3) ఆ మేజిస్ట్రేటు, దరఖాస్తుదారును ఆకర్ణించి ఆ దరఖాస్తుదారు వ్యక్తిత్వమును, ఇంటి పరిస్థితులను మరియు పునరావాసపు భవిష్యదవకాశములను గూర్చి అపరాధుల పరివీక్షణ చట్టము, 1958 క్రింద నియమింపబడిన పరివీక్షణాధికారి జరుపు పరిశీలనతో సహా, తాను ఆవశ్యకమని తలంచునట్టి పరిశీలన జరిపిన పిమ్మట ఈ పరిచ్ఛేదము క్రింద ఉత్తరువు చేయవలెనని రూఢిగా అభిప్రాయపడినచో, వ్రాసి ఉంచవలసిన కారణములనుబట్టి అతడు దరఖాస్తుదారును–

(i) సంరక్షణ సదనములో గాని,

(ii) సంస్కరణ సంస్థలో గాని,

(iii) మేజిస్ట్రేటు నియమించు వ్యక్తి యొక్క పర్యవేక్షణ క్రిందగాని,

ఉత్తరువులో నిర్దిష్టపరచబడునంత కాలావధిపాటు ఉంచవలసినదని ఉత్తరువు చేయవచ్చును.

వ్యభిచారిని ఏ స్థలము నుండి యైనను తర లించుట.

20. (1) మేజిస్ట్రేటు తన అధికారితా పరిధి స్థానిక హద్దులలో ఏ స్థలము నందైనను నివసించుచున్నట్టి, లేక ఆ స్థలమునకు తరుచుగా వెళ్ళుచున్నట్టి ఎవరేని వ్యక్తి వ్యభిచారి అని సమాచారము అందిన మీదట, ఆ అందిన సమాచారపు సారాంశమును రికార్డులో వ్రాసియుంచి అట్టి వ్యక్తిని మేజిస్ట్రేటు సమక్షమున హాజరుకావలసినదనిగాను, ఆ స్థలము నుండి తరలిపోవలసినదనియు, అందు మరల ప్రవేశించరాదనియు ఆ వ్యక్తిని ఎందుకు కోరరాదో కారణమును చూపవలసినదిగాను ఆ వ్యక్తికి ఒక నోటీసును జారీచేయవచ్చును.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద జారీచేయబడిన ప్రతియొక నోటీసుతో పైన వ్రాసిఉంచిన రికార్డు నకలునొక దానిని జతపరచవలెను, ఆ నోటీసు ఎవరికి జారీ చేయబడినదో ఆ వ్యక్తికి నోటీసుతో పాటు ఆ నకలును తామీలు చేయవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (2)లో నిర్దేశించబడిన నోటీసును తామీలు చేసిన పిమ్మట, మేజిస్ట్రేటు, తనకు అందిన సమాచారపు యథార్థతను పరిశీలించుటకుపక్రమించవలెను, సాక్ష్యము నొసగుటకై ఆ వ్యక్తికి ఒక అవకాశము నిచ్చిన పిమ్మట తాను సబబని తలచునట్టి అదనపు సాక్ష్యమును తీసికొనవలెను, మరియు ఆ పరిశీలన జరిపిన మీదట, అట్టి వ్యక్తి వ్యభిచారి అనియు, జనసామాన్యము యొక్క హితము దృష్ట్యా అట్టి వ్యక్తిని, అచట నుండి తరలిపోవలెనని కోరుట, అందు మరల ప్రవేశించరాదని నిషేధించుట ఆవశ్యకమని తనకు తోచినచో, మేజిస్ట్రేటు వ్రాతమూలకమైన ఉత్తరువును, అందు నిర్దిష్టపరచిన రీతిగా ఆ వ్యక్తికి పంపి ఆ ఉత్తరువు ద్వారా ఆ వ్యక్తిని, ఆ స్థలము నుండి ఉత్తరువు చేసిన తేదీనుండి ఏడు దినములకు తక్కువ

కానట్టి (ఉత్తరువులో నిర్దిష్టపరచిన) తేదీ తరువాత, మేజిస్ట్రేటు అధికారితా పరిధి స్థానిక హద్దులలోనున్నదైనను, అట్టి హద్దులకు అవలనున్నదైనను ఉత్తరువులో నిర్దిష్టపరచినట్టి స్థలమునకు అట్టి మార్గము, లేక మార్గముల గుండా అట్టి గడువు లోపల తరలిపోవలసినదని కోరవలెను. అట్టి స్థలముపై అధికారితగల మేజిస్ట్రేటు యొక్క వ్రాతమూలక అనుజ్ఞ లేకుండ ఆ వ్యక్తి ఆ స్థలములో మరల ప్రవేశించ రాదని కూడ నిషేధించవలెను.

(4) (ఏ) ఈ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన ఉత్తరువును అందులో నిర్దిష్టపరచిన కాలావధిలోపల పాటించని లేదా ఒకానొక స్థలములో మరల ప్రవేశించ రాదని నిషేధించిన ఉత్తరువు అమలులో నుండగా అట్టి అనుజ్ఞ లేకుండా ఆ స్థలములో మరల ప్రవేశించిన, లేక

(బీ) ఈ పరిచ్ఛేదము క్రింద ఎవరేని వ్యక్తి ఒక స్థలము నుండి స్వయముగా తరలిపోవలెనని కోరబడినట్లును, అందు మరల ప్రవేశించుటకు కావలసిన అనుజ్ఞను పొందలేదని ఎరిగియుండియు, ఆ వ్యక్తికి ఆ స్థలమునందు ఆశ్రయమిచ్చిన లేక దాచిన వారెవరైనను

రెండు వందల రూపాయలదాక ఉండగల జుర్మానాతో మరియు ఆ అపరాధము కొనసాగుచుండు సందర్భములో మొదటి దినము తరువాత ఆమె లేక అతడు ఆ అపరాధమును జరుపుచు ఉన్నట్టి ఒక్కొక్క దినమునకు ఇరువది రూపాయల దాక ఉండగల అదనపు జుర్మానాతో శిక్షింపబడుదురు.

21. (1) రాజ్యప్రభుత్వము తన వివేచనానుసారముగ, ఈ చట్టము క్రింద సంరక్షణ
తాను సబబని తలచునన్ని సంరక్షణ సదనములను, సంస్కరణ సంస్థలను స్థాపించ సదనములు.
వచ్చును; అట్టి సదనములను, సంస్థలను స్థాపించినపుడు వాటిని విహితరీతిలో నిర్వహించవలెను.

(2) ఈ చట్టము ప్రారంభమైన తరువాత, ఏ వ్యక్తిగాని, రాజ్య ప్రభుత్వము కానట్టి ఏ ప్రాధికారి గాని ఏదేని సంరక్షణ సదనమును, లేక సంస్కరణ సంస్థను, రాజ్యప్రభుత్వముచే ఈ పరిచ్ఛేదము క్రింద జారీచేయబడిన లైసెన్సు క్రిందను, ఆ లైసెన్సులోగల షరతులననుసరించియు తప్ప, స్థాపించరాదు లేక నిర్వహించరాదు.

(3) రాజ్యప్రభుత్వము, ఈ విషయమున తనకు ఒక వ్యక్తిగాని, ప్రాధికారి గాని దరఖాస్తు చేసిన మీదట, అట్టి వ్యక్తికి లేదా ప్రాధికారికి సంరక్షణ సదనమును గాని, సంస్కరణ సంస్థనుగాని స్థాపించ నిర్వహించుటకు, లేక సందర్భానుసారముగ, నిర్వహించుటకు విహిత ప్రరూపములో లైసెన్సును జారీచేయవచ్చును; అట్లు జారీచేసిన లైసెన్సులో, ఈ చట్టము క్రింద చేయబడిన నియమములననుసరించి విధించుట సబబని రాజ్యప్రభుత్వము తలచునట్టి షరతులు ఉండవచ్చును:

అయితే, అట్టి ఏదేని షరతు, సంరక్షణ సదనము యొక్క లేక సంస్కరణ సంస్థ యొక్క యాజమాన్యమును, ఆచరణ సాధ్యమైనపుడెల్లను స్త్రీలకు అప్పగించ వలెనని కోరవచ్చును:

అంతేకాక ఈ చట్టము ప్రారంభమైనప్పుడు ఏదేని సంరక్షణ సదనమును నిర్వహించుచున్న వ్యక్తికి, లేక ప్రాధికారికి, అట్టి లైసెన్సు కొరకై దరఖాస్తు చేయుటకు అట్టి ప్రారంభము నుండి ఆరు మాసముల గడువు నొసగవలెను:

అంతేకాక ఇంకను, స్త్రీల మరియు బాలికల అనైతిక వ్యాపారమును అణచు
(సవరణ) చట్టము, 1978 ప్రారంభమైనప్పుడు ఏదేని సంస్కరణ సంస్థను 1978 లోని
నిర్వహించుచున్న వ్యక్తికి, లేక ప్రాధికారికి, అట్టి లైసెన్సు కొరకై దరఖాస్తు 46వ చట్టము.
చేయుటకు అట్టి ప్రారంభము నుండి ఆరు మాసముల గడువు నొసగవలెను.

(4) లైసెన్సు జారీచేయుటకు పూర్వము రాజ్యప్రభుత్వము, ఇందు నిమిత్తమై తాను నియమించునట్టి అధికారిని, లేక ప్రాధికారిని ఈ విషయమున అందిన దరఖాస్తును గూర్చి సమగ్రమైన మరియు సంపూర్ణమైన దర్యాప్తు జరిపి అట్టి దర్యాప్తు ఫలితమును తనకు రిపోర్టు చేయవలెనని కోరవచ్చును; అట్టి ఏదేని దర్యాప్తును జరుపుటలో ఆ అధికారి లేక ప్రాధికారి విహితపరచబడునట్టి ప్రక్రియను అనుసరించ వలెను.

(5) లైసెన్సు, అంతకు ముందే ప్రతిసంహరింపబడిననే తప్ప, లైసెన్సులో నిర్దిష్టపరచునట్టి కాలావధిపాటు అమలులోనుండును; ఆ కాలావధి ముగియు తేదీకి కనీసము ముప్పది దినములకు పూర్వము ఈ విషయమున దరఖాస్తు చేయబడిన మీదట, అంతే కాలావధిపాటు దానిని నవీకరించవచ్చును.

(6) ఈ చట్టము క్రింద జారీచేయబడిన, లేక నవీకరింపబడిన ఏ లైసెన్సు గాని అంతరణీయముకాదు.

(7) ఈ చట్టము క్రింద లైసెన్సు మంజూరైన ఎవరేని వ్యక్తి గాని, ప్రాధికారిగాని, అట్టి వ్యక్తియొక్క లేక ప్రాధికారియొక్క ఎవరేని ఏజెంటుగాని లేదా సేవకుడు గాని, అందలి ఏవేని షరతులను లేదా ఈ చట్టము నందలి ఏవేని నిబంధనలను, లేదా ఈ చట్టము క్రింద చేయబడిన ఏవేని నియమములను ఉల్లంఘించిన యెడల, లేక ఏదేని సంరక్షణ సదనము లేదా సంస్కరణ సంస్థ యొక్క స్థితిని, యాజమాన్యమును లేక అధీక్షణను గూర్చి రాజ్యప్రభుత్వము తృప్తిచెందనియెడల, ఈ చట్టము క్రింది ఏదేని యితర శాస్తికి గురిచేయుటయే గాక, వ్రాసిఉంచవలసిన కారణములనుబట్టి వ్రాతమూలక ఉత్తరువు ద్వారా రాజ్యప్రభుత్వము ఆ లైసెన్సును ప్రతిసంహరించ వచ్చును:

అయితే, లైసెన్సును ఎందుకు ప్రతిసంహరించరాదో కారణమును చూప వలసినదని లైసెన్సుదారుకు ఒక అవకాశము నిచ్చునంత వరకు అట్టి ఉత్తరువును దేనిని చేయరాదు.

(8) పై ఉపరిచ్ఛేదము క్రింద సంరక్షణ సదనమును లేక సంస్కరణ సంస్థను గూర్చిన లైసెన్సు ప్రతిసంహరింపబడినయెడల, ఆ సంరక్షణ సదనము, లేక సంస్కరణ సంస్థ, అట్టి ప్రతిసంహరణ తేదీ నుండి పనిచేయుట మానుకొనవలెను.

(9) ఈ విషయమున చేయబడు ఏవేని నియమములకు లోబడి, ఈ చట్టము క్రింద జారీచేయబడిన లేక నవీకరింపబడిన ఏదేని లైసెన్సును రాజ్యప్రభుత్వము మార్చ వచ్చును లేదా సవరించవచ్చును.

(9-ఏ) ఈ విషయమున చేయబడిన ఏవేని నియమములకు లోబడి ఒక సంరక్షణ సదనమునందలి నివాసిని మరొక సంరక్షణ సదనమునకు లేక సంస్కరణ సంస్థకు, లేక ఒక సంస్కరణ సంస్థయందలి నివాసిని మరొక సంస్కరణ సంస్థకు లేక సంరక్షణ సదనమునకు బదిలీచేయుట, అట్లు బదిలీ చేయబడవలసిన వ్యక్తి యొక్క నడవడి, ఆ వ్యక్తికి ఈయవలసియున్న శిక్షణ విధానము మరియు కేసుయొక్క యితర పరిస్థితులు—వీటి దృష్ట్యా వాంఛనీయమని తలచబడినయెడల, రాజ్యప్రభుత్వము గాని, ఈ విషయమున దానిచే ప్రాధికార మొసగబడిన ప్రాధికారి గాని అట్లు బదిలీ చేయవచ్చును:

అయితే,

(ఏ) ఈ ఉపపరిచ్ఛేదము క్రింద బదిలీచేసిన వ్యక్తిని, ఏ సదనము, లేక సంస్థనుండి బదిలీచేయుట జరిగినదో ఆ సదనము లేక సంస్థలో ఆ వ్యక్తి ఉండవలసిన కాలావధి కంటె ఎక్కువ కాలావధిపాటు ఏ సదనమునకు, లేక సంస్థకు బదిలీచేయుట జరిగినదో ఆ సదనము, లేక సంస్థలో ఉండవలెనని కోరరాదు.

(బీ) ఈ ఉపపరిచ్ఛేదము క్రింద చేయబడిన ప్రతియొక బదిలీ ఉత్తరువుకు గల కారణములను రికార్డులో వ్రాసిఉంచవలెను.

(10) సంరక్షణ సదనమునైనను, సంస్కరణ సంస్థనైనను ఈ పరిచ్ఛేదపు నిబంధనలననుసరించి తప్ప, స్థాపించు, లేక నిర్వహించు వారెవరైనను, మొదటి అపరాధమగు సందర్భములో, వేయి రూపాయల దాక ఉండగల జుర్మానాతో శిక్షింపబడుదురు, రెండవ, లేక ఆ తరువాతి అపరాధమగు సందర్భములో ఒక సంవత్సర కాలముదాక ఉండగల కాలావధికి కారావాసముతోగాని లేక రెండు వేల రూపాయలదాక ఉండగల జుర్మానాతోగాని, లేక ఈ రెండింటితోగాని శిక్షింపబడుదురు.

21-ఏ. సంరక్షణ సదనమునుగాని, సంస్కరణ సంస్థనుగాని స్థాపించి, నిర్వహించుటకు, లేక సందర్భానుసారముగా నిర్వహించుటకు 21వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రింద లైసెన్సు పొందిన ప్రతియొక వ్యక్తి, లేక ప్రాధికారి, న్యాయస్థానము కోరినపుడెల్లను, అట్టి సదనము, లేక సంస్థ నిర్వహించు రికార్డులను, ఇతర దస్తావేజులను అట్టి న్యాయస్థానము సమక్షమున దాఖలు చేయవలెను. రికార్డులను దాఖలుచేయుట.

22. మహానగర మేజిస్ట్రేటు, లేక మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటు న్యాయ స్థానమున కంటె క్రింది ఏ న్యాయస్థానమైనను 3వ పరిచ్ఛేదము, 4వ పరిచ్ఛేదము, 5వ పరిచ్ఛేదము, 6వ పరిచ్ఛేదము, 7వ పరిచ్ఛేదము లేక 8వ పరిచ్ఛేదము క్రింది ఏ అపరాధమునుగాని విచారణ చేయరాదు. విచారణలు.

22-ఏ. (1) ఏదేని జిల్లాలో గాని, మహానగర ప్రాంతములో గాని ఈ చట్టము క్రింది అపరాధములను శీఘ్రముగ విచారణ చేయుటకై ఏర్పాటుచేయు నిమిత్తము ఒకటి, లేక అంతకంటె ఎక్కువ మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేట్ల లేక సందర్భానుసారముగ మహానగర మేజిస్ట్రేట్ల న్యాయస్థానములను స్థాపించుట ఆవశ్యకమని రాజ్యప్రభుత్వము అభిప్రాయపడినచో రాజపత్రములో అధిసూచన ద్వారాను, ఉన్నత న్యాయస్థానమును సంప్రదించిన పిమ్మటను, ఆ జిల్లా లేక మహానగర ప్రాంతములో అట్టి న్యాయస్థానమును లేక న్యాయస్థానములను స్థాపించవచ్చును. ప్రత్యేక న్యాయస్థానములను స్థాపించు అధికారము.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద స్థాపింపబడిన న్యాయస్థానము, ఉన్నత న్యాయస్థానము అన్యథా ఆదేశించిననేతప్ప, ఈ చట్టము క్రింది కేసుల విషయములో మాత్రమే అధికారితను వినియోగించవలెను.

(3) ఉపపరిచ్ఛేదము (2) యొక్క నిబంధనలకు లోబడి ఏదేని జిల్లాలోగాని, మహానగర ప్రాంతములోగాని ఉపపరిచ్ఛేదము (1). క్రింద స్థాపింపబడిన న్యాయస్థానము యొక్క అధ్యక్షత వహించు అధికారి యొక్క అధికారితా పరిధి మరియు అధికారములు జిల్లా అంతటికి లేక సందర్భానుసారముగ మహానగర ప్రాంతమంతటికి విస్తరించును.

(4) ఈ పరిచ్ఛేదము యొక్క పై నిబంధనలకు లోబడి, ఏదేని జిల్లాలోగాని, మహానగర ప్రాంతములో గాని ఉపపరిచ్ఛేదము (1) క్రింద స్థాపింపబడిన న్యాయస్థానమును, క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క 11వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద లేక సందర్భానుసారముగ 16వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద స్థాపింపబడిన న్యాయస్థానముగ భావించవలెను మరియు ఆ స్మృతి నిబంధనలు తదనుసారముగా అట్టి న్యాయస్థానముల విషయమున వర్తించును. 1974 లోని 2వ చట్టము.

<u>విశదీకరణము</u>:- ఈ పరిచ్ఛేదములో "ఉన్నత న్యాయస్థానము" అను పద బంధమునకు, క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973 యొక్క 2వ పరిచ్ఛేదము నందలి ఖండము (ఈ)లో దానికి ఏ అర్థము కలదో అదే అర్థము ఉండును.

ప్రత్యేక న్యాయ స్థానములను స్థాపించుటకు కేంద్ర ప్రభుత్వము యొక్క అధికారము.

22-ఏఏ. (1) ఈ చట్టము క్రిందివియు మరియు ఒకటి కంటె ఎక్కువ రాజ్యములలో చేయబడినవియు అయినట్టి అపరాధములను శీఘ్రముగా విచారణ చేయుటక్కై ఏర్పాటుచేయు నిమిత్తము ఒకటి, లేక అంతే కంటె ఎక్కువ మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేట్ల లేక మహానగర మేజిస్ట్రేట్ల న్యాయస్థానములను స్థాపించుట ఆవశ్యకమని కేంద్ర ప్రభుత్వము అభిప్రాయపడినచో, అది రాజపత్రములో అధిసూచన ద్వారాను, సంబంధిత ఉన్నత న్యాయస్థానమును సంప్రదించిన పిమ్మట, అట్టి అపరాధముల విచారణక్కై అట్టి న్యాయస్థానమును, లేక న్యాయస్థానములను స్థాపించ వచ్చును.

(2) 22-ఏ పరిచ్ఛేదపు నిబంధనలు, ఆ పరిచ్ఛేదము క్రింద స్థాపించబడిన న్యాయస్థానములకు వర్తించునంత మేరకు ఉపపరిచ్ఛేదము (1) క్రింద స్థాపించబడిన న్యాయస్థానములకు వర్తించును.

కేసులను సంక్షిప్తముగా విచారణ చేయుటకు న్యాయస్థానము నకు అధికారము.

1974 లోని 2వ చట్టము.

22-బీ. క్రిమినలు ప్రక్రియా స్మృతి, 1973లో ఏమి ఉన్నప్పటికిని, రాజ్య ప్రభుత్వము ఆవశ్యకమని తలంచినచో, 22-ఏ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద స్థాపింపబడిన న్యాయస్థానముయొక్క అధ్యక్షతవహించు అధికారితోసహా మేజిస్ట్రేట్లు ఈ చట్టము క్రింది అపరాధములను సంక్షిప్త రీతిలో విచారణ చేయవలెనని ఆదేశించ వచ్చును; సదరు స్మృతి యొక్క 262 నుండి 265 వరకు (రెంటిని కలుపుకొని) గల పరిచ్ఛేదముల నిబంధనలు వీల్కైనంతమేరకు, అట్టి విచారణకు వర్తించును:

అయితే, ఈ పరిచ్ఛేదము క్రింది సంక్షిప్త విచారణలో ఏదేని దోషస్థాపన జరిగిన సందర్భములో మేజిస్ట్రేటు ఒక సంవత్సరమునకు మించని కాలావధిపాటు కారావాస దండన నొసగుట న్యాయసమ్మతమైయుండును:

అంతేకాక, ఈ పరిచ్ఛేదము క్రింద సంక్షిప్త విచారణ ప్రారంభమైనప్పుడు గాని, విచారణ జరుగుచున్నప్పుడు గాని, కేసు స్వభావమునుబట్టి ఒక సంవత్సరమునకు మించిన కాలావధిపాటు కారావాస దండన ఒసగదగియుండునని లేక ఏ ఇతర కారణమును బట్టియైనను కేసును సంక్షిప్తముగా విచారణ చేయుట వాంఛనీయము కాదని మేజిస్ట్రేటుకు తోచినచో మేజిస్ట్రేటు పక్షకారులను ఆకర్ణించిన పిమ్మట అట్లని ఒక ఉత్తరువును, రికార్డులో వ్రాసియుంచి అటు పిమ్మట, యింతకు ముందు పరీక్షించిన సాక్షిని ఎవరినైనను తిరిగి పిలిపించి సదరు స్మృతిలోని నిబంధనల ప్రకారము కేసును ఆకర్ణించుటకు, లేక పునరాకర్ణించుటకు ఉపక్రమించవలెను.

నియమములను చేయు అధికారము.

23. (1) రాజ్యప్రభుత్వము ఈ చట్టము యొక్క ప్రయోజనములను నెరవేర్చుటక్కై రాజపత్రములో అధిసూచన ద్వారా నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకించి, పైన తెల్పబడిన అధికారముల వ్యాపకతకు భంగము లేకుండ అట్టి నియమములు ఈ క్రింది వాటిని గూర్చి నిబంధనలు చేయవచ్చును:-

(ఏ) ఏదేని స్థలమును పబ్లికు స్థలముగా అధిసూచించుట;

(బీ) ఎవరి సురక్షితాభిరక్ష కొరకు, 17వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ఉత్తరువులు చేయబడినవో ఆ వ్యక్తులను అభిరక్షలోవుంచుట, మరియు వారిని పోషించుట;

(బీబీ) 10-ఏ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (3) క్రింద సంస్కరణ సంస్థ నుండి అపరాధిని విడుదల చేయుట; అట్టి అపరాధికి ఒసగవలసిన లైసెన్సు ప్రరూపము;

(సీ) వ్యక్తులను ఈ చట్టము క్రింద సంరక్షణ సదనములలో గాని, సందర్భానుసారముగ, సంస్కరణ సంస్థలలోగాని నిరోధించుట, ఉంచుట, మరియు వారిని పోషించుట;

(డీ) విడుదల చేయబడిన నేరస్థులు, తమ నివాసమును, లేక నివాసములో మార్పును, లేక నివాసములో ఉండకపోవుటను గూర్చి అధిసూచించుటకు సంబంధించి 11వ పరిచ్ఛేదపు నిబంధనలను అమలుపరచుట;

(ఈ) 13వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (1) క్రింద ప్రత్యేక పోలీసు అధికారిని నియమించు ప్రాధికారమును ప్రత్యాయోజనము చేయుట;

(ఎఫ్) 18వ పరిచ్ఛేదపు నిబంధనలను అమలుపరచుట;

(జీ) (i) 21వ పరిచ్ఛేదము క్రింద సంరక్షణ సదనముల మరియు, సంస్కరణ సంస్థల స్థాపన, నిర్వహణ, యాజమాన్యము, అధీక్షణ; మరియు అట్టి సదనములలోగాని, సంస్థలలోగాని నియోగింపబడు వ్యక్తుల నియామకము, అధికారములు మరియు కర్తవ్యములు;

(ii) లైసెన్సు కొరకు చేయవలసిన దరఖాస్తు ప్రరూపము; అట్టి దరఖాస్తులో ఉండవలసిన వివరములు;

(iii) లైసెన్సును జారీచేయుట, లేక నవీకరించుట కొరకైన ప్రక్రియ, అట్టి లైసెన్సును జారీచేయవలసిన, లేక నవీకరించవలసిన గడువు; ఆ లైసెన్సు కొరకు చేయబడు దరఖాస్తును గురించి సమగ్రమైన మరియు సంపూర్ణమైన దర్యాప్తు చేయుటలో అనుసరించవలసిన ప్రక్రియ;

(iv) లైసెన్సు ప్రరూపము, అందులో నిర్దిష్టపరచవలసిన షరతులు;

(v) సంరక్షణ సదనము యొక్కయు, సంస్కరణ సంస్థ యొక్కయు లెక్కలను వ్రాసి ఉంచవలసిన రీతి, ఆడిటు చేయవలసిన రీతి;

(vi) లైసెన్సుదారు రిజిస్టర్లను, వివరణలను వ్రాసియుంచుట; అట్టి రిజిస్టర్ల మరియు వివరణల ప్రరూపము;

(vii) సంరక్షణ సదనముల, సంస్కరణ సంస్థలయందలి నివాసుల కొరకు ఏర్పాటు చేయవలసిన అవేక్షణ, చికిత్స, పోషణ, శిక్షణ, బోధన, నియంత్రణ మరియు క్రమశిక్షణ;

(viii) అట్టి నివాసులను సందర్శించుట, వారితో ఉత్తర ప్రత్యుత్తరములను జరుపుట;

(ix) సంరక్షణ సదనములలో గాని, సంస్కరణ సంస్థలలో గాని నిరోధించవలెనను దండన విధింపబడిన వ్యక్తులను అట్టి సదనములకు లేక, సంస్థలకు పంపుటకు ఏర్పాటుల్లు గావింపబడునంతవరకు వారిని తాత్కాలికముగ నిరోధించుట;

(x) నివాసిని 21వ పరిచ్ఛేదపు ఉపపరిచ్ఛేదము (9-ఏ) క్రింద -

(ఏ) ఒక సంరక్షణ సదనము నుండి మరొక సంరక్షణ సదనమునకు లేదా సంస్కరణ సంస్థకు బదిలీచేయుట;

(బీ) ఒక సంస్కరణ సంస్థ నుండి మరొక సంస్కరణ సంస్థకు లేదా సంరక్షణ సదనమునకు బదిలీచేయుట;

(xi) బాగుపరచ వీలులేని, లేక సంరక్షణ సదనము లేదా సంస్కరణ సంస్థలోని యితర నివాసులపై దుష్ప్రభావము కలిగించుచున్నట్లు

సంస్కరణ సంస్థనుండి న్యాయస్థానపు ఉత్తరువు ననుసరించి కారాగారమునకు బదిలీచేయుట; ఆ వ్యక్తిని అట్టి కారాగారములో నిరోధించియుంచవలసిన కాలావధి;

(xii) 7వ పరిచ్ఛేదము, లేక 8వ పరిచ్ఛేదము క్రింద దండన విధించబడిన వ్యక్తులను సంరక్షణ సదనమునకు గాని, సంస్కరణ సంస్థకు గాని బదిలీచేయుట, అట్టి సదనములో లేక సంస్థలో వారిని నిరోధించి యుంచవలసిన కాలావధి;

(xiii) సంరక్షణ సదనమునందలి లేక సంస్కరణ సంస్థయందలి నివాసులను బేషరతుగా గాని, షరతులకు లోబరచిగాని విడుదల చేయుట, అట్టి షరతులను ఉల్లంఘించిన సందర్భములో వారిని అరెస్టుచేయుట;

(xiv) నివాసులు కొద్ది కాలముపాటు వెళ్లిపోవుటకు వారికి అనుజ్ఞ నొసగుట;

(xv) సంరక్షణ సదనములను, సంస్కరణ సంస్థలను మరియు వ్యక్తులను చేర్చుకొనదగిన, నిరోధించదగిన మరియు పోషించదగిన తదితర సంస్థలను తనిఖీచేయుట;

(హెచ్) విహితపరచవలసిన, లేక విహితపరచదగిన ఏదేని యితర విషయము.

(3) ఉపపరిచ్ఛేదము (2) యొక్క ఖండము (డీ) లేక ఖండము (జీ) క్రింద ఏదేని నియ్యమమును చేయుటలో, దానిని ఉల్లంఘించిన యెడల, రెండు వందల యేబది రూపాయలదాక ఉండగల జుర్మానాతో శిక్షింపబడదగియుందురని రాజ్యప్రభుత్వము నిబంధన చేయవచ్చును.

(4) ఈ చట్టము క్రింద చేయబడిన నియమములన్నింటిని, వాటిని చేసిన పిమ్మట వీల్కైనంత శీఘ్రముగా రాజ్యశాసనమండలి సమక్షమున ఉంచవలెను.

కొన్ని యితర చట్టములకు ఈ చట్టము భంగము కలిగించ కుండుట.

24. సంస్కరణ పాఠశాలల చట్టము, 1897 యొక్క, లేక సదరు చట్టమునకు మార్పులు చేయుచు చేయబడినట్టి, లేక అన్యథా బాలకాపరాధులకు సంబంధించినట్టి ఏదేని రాజ్య చట్టము యొక్క నిబంధనలకు ఈ చట్టములోనున్న దేదియు భంగము కలిగించునదిగ అన్వయింపబడరాదు.

1897 లోని 8వ చట్టము. రద్దు మరియు వ్యావృత్తులు.

25. (1) ఈ చట్టము యొక్క 1వ పరిచ్ఛేదము తప్ప ఇతర నిబంధనలు ఏ రాజ్యములోనైనను అమలులోకి వచ్చిన తేదీనుండి, ఆ రాజ్యములో అట్టి తేదీకి అవ్యవహిత పూర్వము స్త్రీల మరియు బాలికల అనైతిక వ్యాపారమును అణచుటకు లేక వేశ్యా వృత్తిని నివారించుటకు సంబంధించి అమలునందున్న రాజ్య చట్టములు అన్నియు రద్దుచేయబడినవగును.

(2) ఉపపరిచ్ఛేదము (1)లో నిర్దేశింపబడిన ఏదేని రాజ్య చట్టమును ఈ చట్టము రద్దు చేసినప్పటికిని, అట్టి రాజ్య చట్టపు నిబంధనల క్రింద (ఈయబడిన ఏదేని ఆదేశము, చేయబడిన ఏదేని రిజిస్టరు, నియమము, లేక ఉత్తరువు, విధింప బడిన ఏదేని నిర్బంధనతోసహా) చేయబడిన ఏదేని కార్యము, లేక తీసికొనబడిన ఏదేని చర్య, అది ఈ చట్టపు నిబంధనలకు అసంగతముగా లేనంతమేరకు, సదరు నిబంధనలు అట్టి కార్యము చేయబడినప్పుడు, లేక అట్టి చర్య తీసికొనబడినప్పుడు అమలునందుండి యుండిన ఎట్లో అట్లే అట్టి కార్యము, లేక చర్య ఈ చట్టపు నిబంధనల క్రింద చేయబడినట్లు, లేక తీసికొనబడినట్లు భావింపబడి, ఆ ప్రకారమే, ఈ చట్టము క్రింద చేయబడిన ఏదేని కార్యము ద్వారా లేక తీసికొనబడిన ఏదేని చర్య ద్వారా రద్దు చేయబడునంత వరకు, అమలునందు కొనసాగును.

విశదీకరణము :– ఈ పరిచ్ఛేదములో 'రాజ్య చట్టము' అను పదబంధ పరిధిలో 'ప్రొవిన్షియల్ చట్టము' చేరియుండును.

## అనుసూచి

(పరిచ్ఛేదము 2(సీ) చూడుడు)

| పరిచ్ఛేదము | అధికారములను వినియోగించుటకు సమర్థతగల మేజిస్ట్రేటు |
|---|---|
| 7 (1) | జిల్లా మేజిస్ట్రేటు |
| 11 (4) | మహానగర మేజిస్ట్రేటు, లెక మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటు. |
| 15 (5) | మహానగర మేజిస్ట్రేటు, మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటు, జిల్లా మేజిస్ట్రేటు, లేక సబ్–డివిజినల్ మేజిస్ట్రేటు. |
| 16 | మహానగర మేజిస్ట్రేటు, మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటు, జిల్లా మేజిస్ట్రేటు, లేక సబ్–డివిజనల్ మేజిస్ట్రేటు. |
| 18 | జిల్లా మేజిస్ట్రేటు, లేక సబ్–డివిజనల్ మేజిస్ట్రేటు. |
| 19. | మహానగర మేజిస్ట్రేటు, మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటు, జిల్లా మేజిస్ట్రేటు, లేక సబ్–డివిజనల్ మేజిస్ట్రేటు. |
| 20. | జిల్లా మేజిస్ట్రేటు, సబ్–డివిజనల్ మేజిస్ట్రేటు, లేక రాజ్య ప్రభుత్వముచే ప్రత్యేకముగా అధికారమొసగబడిన ఏవరేని కార్యపాలక మేజిస్ట్రేటు. |
| 22–బీ. | మహానగర మేజిస్ట్రేటు, లేక మొదటి తరగతి న్యాయిక మేజిస్ట్రేటు. |